News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :190 | ఖమ్మం | ఆదివారం, ఆగస్టు 24, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad




- హత్య జరిగిన రోజే.. నిందితుడిని ముందే అనుమానించిన తల్లి
- ప్రవర్తన చూసి ప్రశ్నిస్తే.. దబాయించిన బాలుడు
- క్రైమ్ వెబ్‌సిరీస్‌లు చూసి తప్పటడుగులు
- సహస్ర హత్య కేసులో సంచలన విషయాలు

వివరాలు 2లో..

ఎవరైనా తోటి పిల్లల వస్తువులపై మనసు పడితే తనకూ కొనివ్వాలని తల్లిదండ్రులను పోరుపెడతారు.. అతను మాత్రం ఇంట్లోకి చొరబడి ఎలా కొట్టేయాలో ప్లాన్ రాసుకున్నాడు. పిల్లలు తప్పు చేస్తూ దొరికిపోతే భయంతో పారిపోతారు.. అతను మాత్రం హత్య వరకూ వెళ్లాడు. ఇలాంటి నేరం చేస్తే ఎవరైనా భయపడిపోతారు.. అతను మాత్రం ఏ జంకూ లేకుండా ఆధారాలు మాయం చేయడానికి ప్రయత్నించాడు. పక్కింట్లో బాలికను చంపేసి కూడా బాధపడని అతడు.. అదేరోజు తన పెంపుడు కుందేలు చనిపోతే మాత్రం దిగాలు పడ్డాడు. అనుమానంతో ప్రశ్నించిన తల్లినీ మాయమాటలతో బురిడీ కొట్టించాడు. కూకట్‌పల్లి సంగీత్‌నగర్‌లో బాలిక సహస్ర హత్య కేసులో నిందితుడు పదో తరగతి విద్యార్థి ప్రవర్తన ఇది. విచారణలో అతడు వెల్లడించిన విషయాలకు పోలీసులు సైతం ఆశ్చర్యపోయారు. ఇందుకు సంబంధించిన వివరాలను సైబరాబాద్ పోలీసు కమిషనరేట్‌లో సీపీ అవినాశ్ మహంతి శనివారం మీడియాకు వెల్లడించారు.



# పార్టీ తరపునే బీసీలకు 42% రిజర్వేషన్లు

- బిల్లుల ఆమోదంలో జాప్యంతో కాంగ్రెస్ యోచన
- దీనిపై పీఏసీ సమావేశంలో చర్చ
- తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయం
- రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్న బీసీ రిజర్వేషన్ల సవరణ బిల్లు
- బిల్లు ఆమోదం ఆలస్యమవుతున్నందున ప్రత్యామ్నాయ మార్గం ఎంపిక
- పార్టీ పరంగా 42 శాతం సీట్లను బీసీలకు కేటాయించాలని కాంగ్రెస్ నిశ్చయం
- ఈ విధానంతోనే ఎన్నికల బరిలోకి దిగాలని అధికార పార్టీ యోచన



పార్టీ తరపునే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలనే సమాలోచనలు కాంగ్రెస్ నేతలు చేస్తున్నట్లు తెలుస్తోంది. శనివారం జరిగిన రాష్ట్ర కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల, సలహా కమిటీల ఉమ్మడి సమావేశంలో ఇదే దిశగా చర్చలు సాగినట్లు సమాచారం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీలో ఆమోదించిన బిల్లులు రాష్ట్రపతి వద్ద పెండింగులో ఉన్నాయి. మరోవైపు, వచ్చే నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలున్నాయి. రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురుచూస్తూ ఉంటే హైకోర్టు ఆదేశాల అమలు సాధ్యం కాదని పార్టీ నేతలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో న్యాయకోవిదుల సలహాలు తీసుకునేందుకు పార్టీ తరపున కమిటీ ఏర్పాటుకు పీఏసీ నిర్ణయించింది.
బిల్లుల ఆమోదంలో జాప్యం జరుగుతున్నందున ఎలా ముందుకెళ్లాలో ఈ కమిటీ అధ్యయనం చేసి ఈ నెల 28లోగా నివేదిక ఇవ్వాలని పీఏసీ సూచించింది. సమావేశంలో పాల్గొన్న బీసీ నేతలు మాత్రం రిజర్వేషన్ల అమలులో ఏమాత్రం వెనక్కి తగ్గినా రాహుల్ గాంధీకి చెడ్డపేరు వస్తుందని చెప్పినట్లు తెలుస్తోంది. అటు పార్టీకి, ఇటు ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా ఉండేలా మధ్యేమార్గంగా పార్టీపరంగా బీసీలకు 42 శాతం టికెట్లు ఇచ్చి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని కొందరు నేతలు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే మంత్రుల కమిటీ, పార్టీ కమిటీలు ఇచ్చే నివేదికల ఆధారంగా ఈ నెలాఖరుకల్లా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్ణయం తీసుకోనుందని సమాచారం.

వివరాలు 2లో..

## జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీకి అవకాశమివ్వాలి



- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలన్న మంత్రి
- జూబ్లీహిల్స్‌లో 6 వేల కొత్త రేషన్ కార్డులు ఇచ్చామన్న మంత్రి
- పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ పథకాలను పూర్తి చేయాలని సూచన

వివరాలు 2లో..

## రెండుసార్లు హెచ్చరిస్తా మూడోసారి చర్యలే


- సీనియర్లు బాగానే ఉన్నారు.. కొత్తగా ఎన్నికైనవారే
- ఎమ్మెల్యేలు గాడితప్పితే కఠిన నిర్ణయాలు ఖాయమని సీఎం హెచ్చరిక



వివరాలు 2లో..

## వాట్సప్, ఈమెయిళ్లలో దూషించారన్న ఆరోపణలకు ఎస్సీ, ఎస్టీ చట్టం వర్తించదు

అవి బహిరంగ ప్రదేశాల నిర్వచనం కిందకు రావు: హైకోర్టు



నాలుగు గోడల మధ్య జరిగిన ఘటనలు, వాట్సప్ మెసేజ్‌లు, ఈమెయిళ్లు బహిరంగ ప్రదేశాల నిర్వచనం కిందకు రావని... వాటిలో కులం పేరుతో దూషించారన్న ఆరోపణలకు ఎస్సీ, ఎస్టీ కేసు వర్తించదని హైకోర్టు తేల్చిచెప్పింది. చట్టం నిబంధనలతోపాటు సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం బహిరంగ ప్రదేశంలో ఘటన జరిగినపుడే ఎస్సీ, ఎస్టీ కేసు వర్తిస్తుందని, భార్యాభర్తల మధ్య నాలుగు గోడల మధ్య జరిగిన ఘటనపై ఎస్సీ, ఎస్టీ కేసు కొనసాగించడం న్యాయప్రక్రియను

వివరాలు 2లో..

## హైదరాబాద్ వచ్చేయండి.. ఓపెన్ ఏఐ సీఈఓకు కేటీఆర్ ఆహ్వానం

- వచ్చే నెల భారత్ కు వస్తున్న ఓపెన్ ఏఐ సీఈవో
- ఓపెన్ ఏఐకి హైదరాబాద్ సరైన ప్రవేశ ద్వారమన్న కేటీఆర్
- భారత్ లో తొలి కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని విన్నపం

ప్రపంచవ్యాప్తంగా టెక్నాలజీ రంగంలో సంచలనం సృష్టిస్తున్న చాట్‌జీపీటీ మాతృసంస్థ ‘ఓపెన్ ఏఐ’ భారత్‌లో అడుగుపెట్టేం దుకు సిద్ధమవుతున్న వేళ, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక

వివరాలు 2లో..




## దేశంలోనే రిచ్చెస్ట్ సీఎం చంద్రబాబు..

ఏపీ ముఖ్యమంత్రి ఆస్తి ఎన్ని వందల కోట్లంటే..



- ఏపీ ముఖ్యమంత్రి ఆస్తి 931 కోట్లు
- సెకండ్ ప్లేస్ లో అరుణాచల్ సీఎం
- ఫెమా ఖండు ఆస్తి రూ.332 కోట్లు
- దేశంలో ఈ ఇద్దరు సీఎంలు బిలియనీర్లు
- బెంగాల్ సీఎం మమత లీస్ట్
- ఆమె ఆస్తి కేవలం రూ.15 లక్షలే
- తాజా జాబితా విడుదల చేసిన ఏడీఆర్

దేశంలోని అత్యంత సంపన్నుడైన ముఖ్య మంత్రిగా చంద్రబాబు నిలిచారు. ఆయన ఆస్తి రూ. 931 కోట్లని ఏడీఆర్ నివేదిక స్పష్టం చేసింది. అదే విధంగా చివరి స్థానంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ఉన్నారు. ఆమె వద్ద

వివరాలు 2లో..



## 2026లో తమిళనాడులో చరిత్ర సృష్టిస్తాం

- మధురై సభను విజయవంతం చేసిన మద్దతుదారులకు విజయ్ కృతజ్ఞతలు
- విమర్శల్లోని మంచిని మాత్రమే స్వీకరించి ముందుకు సాగుతామని వెల్లడి
- విభజన శక్తులకు, కపట రాజకీయాలకు తమ పార్టీ వ్యతిరేకమని స్పష్టీకరణ
- 1967, 1977 నాటి చారిత్రక తీర్పు 2026లో పునరావృతమవుతుందని ధీమా
- పని మాత్రమే రాజకీయాల మాతృభాష అని కీలక వ్యాఖ్య

వివరాలు 2లో..

# పార్టీ తరఫునే బీసీలకు 42% రిజర్వేషన్లు

- మొదటి పేజీ తరువాయి

పీఏసీ సమావేశంలో ప్రధానంగా బీసీ రిజర్వేషన్లు, ఓటు చోరీపై ప్రచారం, స్థానిక సంస్థల ఎన్నికలు, యూరియా కొరత తదితర అంశాలపై చర్చలు సాగినట్లు నేతలు తెలిపారు. సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, సీనియర్ నేతలు జానారెడ్డి, గీతారెడ్డి, షబ్బీర్ అలీ, కేశవరావు, సంపత్‌కుమార్, సుదర్శన్‌రెడ్డి, జగ్గారెడ్డి, మధుయాస్కీ, అంజన్‌కుమార్ యాదవ్, ఆది శ్రీనివాస్, అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

**యూరియాపై భారత రాష్ట్ర సమితి దుష్ప్రచారం: మహేశ్‌కుమార్‌గౌడ్**

రాష్ట్రంలో యూరియా కొరత ఉందని భారత రాష్ట్ర సమితి దుష్ప్రచారం చేస్తూ రైతుల్లో భయాందోళనలు సృష్టించేలా రాజకీయాలు చేస్తోందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. వీటిని ఎదుర్కొని పక్కా ప్రచార ప్రణాళికతో పార్టీ శ్రేణులను ముందుకు నడిపించాలని ఆయన నేతలకు సూచించారు. పీఏసీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. "దేశంలో ఓట్లచోరీ పెద్దఎత్తున జరిగింది. భాజపా దాంతోనే మూడోసారి గెలిచింది.. రాహుల్‌గాంధీ ఈ విషయాలన్నీ ప్రజలకు చెప్పి ఉద్యమాన్ని చేపట్టారు. రాష్ట్రంలోనూ ఈ అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి. రాష్ట్రంలో ప్రజాపాలన అద్భుతమైన ఫలితాలు ఇస్తోంది. పీసీసీ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు" అని అన్నారు. ఈ సందర్భంగా ఓటు చోరీ ప్రచార కార్యక్రమాలకు సంబంధించిన లోగోను సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఏఐసీసీ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ ఆవిష్కరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అభ్యర్థి ఎంపిక నిర్ణయం కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీదేనని పీఏసీ తెలిపింది.

## రెండుసార్లు హెచ్చరిస్తా  మూడోసారి చర్యలే

తెదేపా ఎమ్మెల్యేలు కొందరు ఇటీవల వివాదాస్పద ప్రవర్తనతో వార్తల్లోకి ఎక్కడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. సీనియర్ ఎమ్మెల్యేలకు పార్టీ విధానాలు, క్రమశిక్షణ గురించి తెలుసు కాబట్టి పద్ధతిగా నడుచుకుంటున్నారని, కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు మరింత బాధ్యతగా ఉండాల్సింది పోయి అక్కడక్కడ గాడి తప్పుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటివరకు 35 మంది ఎమ్మెల్యేలను పిలిచి ముఖాముఖి మాట్లాడానని తెలిపారు. "గాడి తప్పుతున్న ఎమ్మెల్యేలకు ఒకసారి పిలిచి పద్ధతి మార్చుకోవాలని చెబుతాను. తీరు మారకపోతే రెండోసారీ పిలిచి చెబుతాను. అప్పటికీ మారకపోతే మూడోసారి చెప్పడం ఉండదు. కఠినంగా వ్యవహరిస్తాను. అసలు రెండోసారి పిలవాలా వద్దా అన్నది వారి ప్రవర్తనపై ఆధారపడి ఉంటుంది" అని ఘాటుగా హెచ్చరించారు. శనివారం రాత్రి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో... పార్టీ లోక్‌సభ నియోజకవర్గ అధ్యక్షులు, కమిటీల ఎంపికపై నియమించిన త్రిసభ్య కమిటీల సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన ఈ విషయం చెప్పారు. "కూటమి బాగుంటేనే ప్రజలూ బాగుంటారు. ప్రజాప్రతినిధులే తప్పులు చేయడం సరికాదు. సమన్వయకర్తలు, ఇన్‌ఛార్జి మంత్రులు ఈ విషయాన్ని ఎమ్మెల్యేలకు అర్థమయ్యేలా చెప్పండి" అని ఆయన పేర్కొన్నారు. సెప్టెంబరు 6న అనంతపురంలో సూపర్‌సిక్స్ సూపర్‌హిట్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. "గెలిచాం.. అధికారంలో ఉన్నామని ధీమా వద్దు. వైకాపా తప్పుడు ప్రచారాలపై మౌనంగా ఉండొద్దు. ప్రజలకు వాస్తవాలు చెబుతూనే ఉండాలి" అని పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. "సంక్షేమ పథకాలపై చర్చ జరగకూడదనేది వైకాపా ప్రధాన లక్ష్యం. కానీ చేసిన మంచిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనపై ఉంది" అని చంద్రబాబు పేర్కొన్నారు.

బలహీనుల్ని ఎంపిక చేస్తే పార్టీకి, ప్రభుత్వానికి నష్టం: "పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ప్రత్యేకదృష్టి సారించాం. మొహమాటాలకు పోయి డమ్మీలు, బలహీనుల్ని ఎంపిక చేస్తే ప్రభుత్వం, పార్టీ నష్టపోతాయి. పార్లమెంటరీ కమిటీల నియామకం అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా జరగాలి. కమిటీల నియామకంలో సోషల్ రీఇంజినీరింగ్ జరగాలి. అన్ని వర్గాలకూ ప్రాతినిధ్యం కల్పించాలి. బలమైన నేతలకు అవకాశం ఇవ్వాలి. కమిటీలు బలంగా, చురుగ్గా" ఉండాలి అని చంద్రబాబు తెలిపారు. యువతకు అవకాశాలిస్తున్నాం: "తెదేపా సిద్ధాంతం చాలా బలమైంది. పార్టీని రీ ఆర్గనైజ్, రీస్ట్రక్చర్ చేశాం. యువతకు అవకాశాలిస్తున్నాం. అందుకే ఇన్నేళ్లుగా పార్టీ ప్రజాదరణ పొందుతోంది. ఎన్నో పోరాటాలు చేసి ఇక్కడికొచ్చామని, సవాళ్లు ఎదుర్కొని నిలబడ్డామని మర్చిపోవద్దు. అధికారంలో ఉన్నాం కదా అని అలసత్వం వద్దు. పార్టీ, ప్రభుత్వ ప్రతిష్ఠ పెంచేలా నేతల పనితీరు ఉండాలి. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలి. ప్రజలతో మమేకం కావాలి" అని నిర్దేశించారు. ఏడాదిలోనే ఇన్ని పనులు గొప్ప ముందడుగు: "వైకాపా ప్రభుత్వం వ్యవస్థలను నాశనం చేసింది. అయినా వాటన్నింటినీ ఎదుర్కొని సంక్షేమం అమలుచేస్తున్నాం. అభివృద్ధి ఆగకుండా చూస్తున్నాం. 'సూపర్‌సిక్స్‌ను సూపర్‌హిట్ చేశాం. పథకాలు సకాలంలో అమలు కావడంతో ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది. ప్రతి వర్గానికీ ఏదో ఒక లబ్ధి చేకూర్చాం. ఏడాదిలోనే ఇన్ని పనులు చేయడం గొప్ప ముందడుగు" అని తెలిపారు.

**29న సీఎం విశాఖ పర్యటన**

ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నెల 29న విశాఖపట్నం రానున్నారు. 29న ఉదయం 11 గంటలకు విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారు. వెంటనే నోవోటెల్ హోటల్‌కు వెళ్లి అక్కడ జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆ తర్వాత పర్యాటక శాఖ ఆధ్వర్యంలో డబుల్‌డెక్కర్ బస్సుల్ని, వీఎంఆర్‌డీఏ ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. శాప్ ఆధ్వర్యంలో ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో జరిగే జాతీయ క్రీడా దినోత్సవం ముగింపు కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం ప్రో కబడ్డీ పోటీలను ప్రారంభిస్తారు. అనంతరం గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో 'మండలి వెంకట కృష్ణారావు రాష్ట్ర అధికార భాషా సంఘం' నిర్వహించే కార్యక్రమానికి హాజరవుతారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి అధికారిక ఉత్తర్వులు రావాల్సి ఉందని కలెక్టర్ హరేంధిరప్రసాద్ తెలిపారు.

## హత్య జరిగిన రోజే.. నిందితుడిని ముందే అనుమానించిన తల్లి

**కళ్లు మూసుకొని కత్తితో పొడిచి..**

సెలవు రోజుల్లో గల్లీలో పిల్లలందరూ కలిసి క్రికెట్ ఆడేవారు. కొన్ని రోజుల క్రితం సహస్ర తమ్ముడి బ్యాట్ నచ్చిన నిందితుడు తానొకసారి ఆడి ఇస్తానని అడగ్గా.. అతడు అంగీకరించలేదు. దీంతో ఎలాగైనా దాన్ని కొట్టేయాలని నిర్ణయించుకున్నాడు. వారి అపార్ట్‌మెంట్ల మధ్య కేవలం 2 అడుగుల దూరం మాత్రమే ఉండటంతో రెండుసార్లు గోడదూకి వెళ్లి పరిశీలించాడు. ఇంట్లో వాళ్లు బయటకు వెళ్లినా తలుపులు తీసి లోపలకు వెళ్లే అవకాశం ఉందని గ్రహించాడు. ఓటీటీలో క్రైమ్ వెబ్‌సిరీస్‌లు, యూట్యూబ్‌లో సీఐడీ సీరియల్స్ చూసిన అనుభవంతో దొంగతనానికి పథకం రాసుకున్నాడు. ఎవరైనా అడ్డొస్తే భయపెట్టాలని వంటగదిలోని కత్తి తీసుకొని బయలుదేరాడు. కానీ, ఇంట్లో ఎవరూ ఉండరనకుంటే సహస్ర కనిపించడంతో కాసేపు ఆలోచించాడు. ఆమె టీవీ చూస్తుండటంతో గుట్టుగా వెళ్లి బ్యాట్ తీసుకొని బయలుదేరాడు. ఈలోపు బాలిక గమనించి దొంగదొంగ అంటూ కేకలు వేస్తూ.. ఇంటి గుమ్మం వద్ద అతని చొక్కా పట్టుకొని వెనక్కి లాగింది. మీ డాడీకి చెబుతానంటూ బెదిరించింది. దీంతో భయపడిన బాలుడు కత్తితో విచక్షణరహితంగా పొడిచాడు. మెడపై తీవ్రగాయం కావటంతో బాలిక నిర్జీవంగా పడిపోయింది. తరువాత బాలుడు కత్తిని అక్కడే నీళ్లతో కడుక్కొని, బ్యాట్ తీసుకొని తన ఇంటికి వచ్చాడు.

**అమ్మ మీద ఒట్టు పెట్టి అబద్ధం..**

ఇంట్లో తండ్రి, సోదరి ఉండటం చూసి.. రక్తపు మరకలు అంటిన చొక్కా కనబడకుండా అక్కడే ఆరేసిన మరో చొక్కాను అడ్డుపెట్టుకొని లోపలికి వెళ్లాడు. కత్తిని ఫ్రిజ్‌పై కవర్‌లో దాచాడు. దుస్తులు విప్పి వాషింగ్‌మెషిన్‌లో వేసి, స్నానం చేశాడు. తరువాత అతడు పెంచుకునే కుందేలు అపస్మారకస్థితికి చేరటంతో ఆసుపత్రికి తీసుకెళ్లాడు. పరీక్షించిన వైద్యులు అది చనిపోయినట్టు చెప్పడంతో దిగాలుగా ఇంటికి చేరాడు. అప్పటికే సహస్ర హత్య విషయం వెలుగులోకి వచ్చింది.

పోలీసులు అతన్ని విచారించగా.. తాను ఇంట్లోనే ఉన్నానని.. సహస్ర డాడీ..డాడీ అంటూ కేకలు వేయడం వినిపించిందని.. కరడుగట్టిన నేరస్థుడే ఇదంతా చేసి ఉంటాడని వారిని తప్పుదోవ పట్టించబోయాడు. కుమారుడి ప్రవర్తనలో మార్పును తల్లి పసిగట్టింది. ఎవరూ చెప్పకుండానే స్నానం చేయటం, దుస్తులు తానే ఉతుక్కోవడం చూసి.. 'సహస్ర హత్య విషయం నీకేమైనా తెలుసా' అని ప్రశ్నించింది. అయినా బాలుడు ఆమె మీద ఒట్టేసి తానేం చేయలేదంటూ అమాయకత్వం నటించాడు. నువ్వే నన్ను పోలీసులకు పట్టించేలా ఉన్నావంటూ తల్లిని దబాయించాడు.

**క్రికెట్ బ్యాట్ కొనేందుకు డబ్బుల్లేవని..**

బాలిక శరీరంపై కత్తిపోట్లు బలంగా లేవని, 14-15 ఏళ్ల వయసున్న వారు చేసి ఉంటారని పోస్టుమార్టం చేసిన వైద్యులు చెప్పారు. ఆ దిశగా దర్యాప్తు చేపట్టిన పోలీసులకు.. హత్య సమయంలో ఒక బాలుడు గోడ పక్కన అనుమానాస్పదంగా కనిపించాడని అపార్ట్‌మెంటులో ఉంటున్న ఒక విద్యార్థి చెప్పాడు. దాని ఆధారంగా బాలుడిని ఠాణాకు తీసుకెళ్లి ప్రశ్నించారు. 'క్రికెట్ బ్యాట్‌పై మోజు పడ్డాను. ఇప్పటికే మా కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది. బ్యాట్ కొనివ్వమని అమ్మానాన్నలను ఇబ్బంది పెట్టకూడదని.. చోరీకి వెళ్లాను. దొంగతనం గురించి నా తల్లిదండ్రులకు చెబుతానని సహస్ర అనడంతో భయమేసి కత్తితో పొడిచాను' అని అంగీకరించాడు. అతన్ని సీసీఎల్ (చైల్డ్ ఇన్ కాన్‌ఫ్లిక్ట్ విత్ లా) ప్రకారం న్యాయస్థానంలో హాజరుపరిచారు.

**సీఐడీ ఆఫీసర్ అవుతాననేవాడు..**

నిందితుడు తనను సీఐడీ అధికారిగా భావించుకునేవాడని పోలీసుల దర్యాప్తులో తేలింది. మిత్రులతో తాను పెద్దయ్యాకద

సీఐడీ ఆఫీసర్ అవుతానని చెబుతుండేవాడు. 2 నెలల క్రితం తన బ్యాట్ విరగ్గొట్టావని బెదిరించి ఓ బాలుడి వద్ద రూ.500 తీసుకుని ఆ డబ్బుతో పాత సెల్‌ఫోన్ కొన్నాడు. దానిలో హత్య, నేరాల వీడియోలు చూస్తుండటంతో తల్లి గమనించి స్విచ్ఛాఫ్ చేసింది.

## వాట్సప్, ఈమెయిళ్లలో దూషించారన్న ఆరోపణలకు ఎస్సీ, ఎస్టీ చట్టం వర్తించదు

- మొదటి పేజీ తరువాయి

దుర్వినియోగం చేయడమేనంది. విడాకులు తీసుకున్న తరువాత తనపై మాజీ భర్త కె.క్రాంతికిరణ్ పెట్టిన ఎస్సీ, ఎస్టీ కేసును కొట్టివేయాలని కోరుతూ సికింద్రాబాద్‌కు చెందిన డి.నిరుపమ, ఆమె తండ్రి అనుపమబాబు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ ఇ.వి.వేణుగోపాల్ ఇటీవల విచారణ చేపట్టారు. పిటిషనర్ల తరఫు న్యాయవాది విమల్ వర్మ వాసిరెడ్డి వాదనలు వినిపిస్తూ మొదటి భర్త నుంచి విడిపోయిన నిరుపమ... కె.క్రాంతికిరణ్‌ను రెండో పెళ్లి చేసుకున్నారని తెలిపారు. అనంతరం అభిప్రాయ భేదాలు రావడంతో పరస్పర అంగీకారంతో విడాకులు పొందారన్నారు. వాట్సప్ మెసేజ్‌లు, ఈమెయిళ్ల ఆధారంగా 10 నెలల తరువాత కె.క్రాంతికిరణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పిటిషనర్లపై కేసు నమోదైందని పేర్కొన్నారు. దంపతుల మధ్య వివాదంలో జరిగిన ఘటన అని... వాట్సప్ మెసేజ్‌లు, ఈమెయిళ్లు బహిరంగ ప్రదేశాల నిర్వచనం కిందకు రావంటూ హితేశ్ వర్మ వర్సెస్ ఉత్తరాఖండ్ స్టేట్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఎస్సీ, ఎస్టీ కేసు వర్తించదన్నారు. వాదనలను విన్న న్యాయమూర్తి... బహిరంగ ప్రదేశంలో దూషించినట్లు ఆధారాలు లేవని, ప్రత్యక్షంగా చూసినట్లు స్వతంత్ర సాక్షులు ఎవరూ చెప్పలేదన్నారు. దాంపత్య వివాదంతో పాటు ప్రైవేటుగా ఇంట్లో జరిగిన ఘటనపై ఎస్సీ, ఎస్టీ కేసును కొనసాగించలేమన్నారు. పిటిషనర్లపై కింది కోర్టులో ఉన్న ఎస్సీ, ఎస్టీ కేసును కొట్టివేస్తూ తీర్పు వెలువరించారు.

## జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీకి అవకాశమివ్వాలి

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీకి అవకాశం ఇస్తే నియోజకవర్గం అభివృద్ధి చెందు తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయా లని ఆయన పిలుపునిచ్చారు.

ప్రజాభవన్‌లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై కాంగ్రెస్ కీలక సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను ఇంటింటా ప్రచారం చేయాలని ఆయన అన్నారు. జూబ్లీహిల్స్‌లో 6 వేల కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని గుర్తు చేశారు. ప్రతి బూత్‌కు ఒకరు ఇంఛార్జ్‌గా ఉండాలని సూచించారు. పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాలు, డ్రైనేజీ, రోడ్ల సమస్యలు ఎక్కడా ఉండకూడదని ఆదేశించారు. నియోజకవర్గంలోని 7 డివిజన్లలో ఇంఛార్జ్ ఉపాధ్యక్షులు, కార్పొరేషన్ చైర్మన్‌లు ప్రభావవంతంగా పనిచేయాలని సూచించారు. డివిజన్లలో కార్యాలయాలు ప్రారంభించాలని అన్నారు. బూత్ వారీగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, పెండింగ్‌లో ఉన్న ఇతర ప్రభుత్వ పథకాలను పూర్తి చేయాలని ఆదేశించారు.

## 2026లో తమిళనాడులో చరిత్ర సృష్టిస్తాం

తమిళనాడులో 2026 అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ చరిత్రాత్మక విజయం సాధించడం ఖాయమని తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత, ప్రముఖ నటుడు విజయ్ ధీమా వ్యక్తం చేశారు. 1967, 1977లలో ప్రజలు చారిత్రక తీర్పు ఇచ్చినట్టే, రాబోయే ఎన్నికల్లో ప్రజలు తమకు కూడా ఘన విజయాన్ని అందిస్తారని ఆయన అన్నారు. మధురైలో జరిగిన పార్టీ రెండో రాష్ట్రస్థాయి సమావేశం విజయవంతం కావడంపై ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మధురై సభను చరిత్రలో ఒక కీలక మలుపుగా అభివర్ణించిన విజయ్, సభకు తరలివచ్చిన జనసందోహాన్ని చూసి తన హృదయం గర్వంతో, ఆనందంతో నిండిపోయిందని తెలిపారు. "సముద్రమంతా మధురైలో కలిసినట్టుగా ప్రజలు తరలివచ్చారు. ఇంతటి ప్రేమను పొందడానికి నేనేం తపస్సు చేశానో అర్థం కావడం లేదు. మీరంతా నా కుటుంబంగా దొరికినందుకు ఆ భగవంతుడికి, ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా" అని ఆయన భావోద్వేగంగా పేర్కొన్నారు. తమ రాజకీయాలు ఎల్లప్పుడూ విభజన శక్తులకు, ప్రభుత్వంలోని కపట నాటకాలకు వ్యతిరేకంగానే ఉంటాయని విజయ్ స్పష్టం చేశారు. "మా స్పష్టమైన, రాజీలేని వైఖరిని ప్రజలు మనస్ఫూర్తిగా స్వాగతించారు. ఇకపై ఎలాంటి సంకోచం లేకుండా ముందుకు సాగుతాం. ఎందుకంటే, పనే రాజకీయాల మాతృభాష" అని ఆయన

అన్నారు. తమపై వచ్చే విమర్శల నుంచి కేవలం మంచిని మాత్రమే స్వీకరించి, ప్రతికూలతలను చిరునవ్వుతో తిప్పికొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సమావేశం విజయవంతం కావడానికి అహర్నిశలు శ్రమించిన పార్టీ ఆఫీస్ బేరర్లు, కోఆర్డినేటర్లు, కార్యకర్తలకు విజయ్ ధన్యవాదాలు తెలిపారు. తమ రాజకీయాలు ప్రజాస్వామ్య విలువలు, నిజాయతీ పునాదులపై ప్రజా కేంద్రకంగానే సాగుతాయని ఆయన పునరుద్ఘాటించారు. స్వచ్ఛమైన, ప్రజల కోసం పనిచేసే రాజకీయ అధికారాన్ని సాధించి తీరుతామని విజయ్ విశ్వాసం వ్యక్తం చేశారు.

## దేశంలోనే రిచ్చెస్ట్ సీఎం చంద్రబాబు..

- మొదటి పేజీ తరువాయి

కేవలం రూ. 15 లక్షల ఆస్తి మాత్రమే ఉన్నట్టు నివేదిక తేల్చింది. డిసెంబర్ 2024 తర్వాత జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు, ఉప ఎన్నికల తర్వాత రూపొందించిన అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ తాజాగా నివేదిక ఇచ్చింది. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు సీఎంలు దాఖలు చేసిన అఫిడవిట్‌లలో పేర్కొన్న డేటా ఆధారంగా ఈ జాబితా రూపొందించినట్టు స్పష్టం చేసింది.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు కూడా రూ.931 కోట్లకు పైగా ఆస్తులతో అగ్రస్థానంలో కొనసాగుతున్నారు, అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన పెమా ఖండు (రూ.332 కోట్లు) తర్వాతి స్థానంలో ఉన్నారు. ఈ ఇద్దరు మాత్రమే జాబితాలో బిలియనీర్లు. నివేదిక ప్రకారం, బెనర్జీ రూ.15 లక్షల ఆస్తులు ప్రకటించగా, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా రూ.55 లక్షల ఆస్తులు కలిగి ఉన్నారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ రూ.1 కోటి  కన్నా కొంచెం ఎక్కువ ఆస్తులతో చివరి నుంచి మూడో స్థానంలో ఉన్నారు. ఇదిలా ఉండగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆస్తి విలువ 30.10 కోట్లు అని ఏడీఆర్ నివేదిక పేర్కొంది.

**బెంగాల్ సీఎంకు ఇల్లు లేదు**

ఎన్నికల అఫిడవిట్ ప్రకారం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి ఎలాంటి ఇల్లు, భూమి లేదు. 2020-21లో మమతా బెనర్జీ దాఖలు చేసిన ఆదాయపు పన్నురిటర్న్ , రూ. 15.4 లక్షలు. 2016 అసెంబ్లీ ఎన్నికల సమయంలో, ఆమె ఆస్తుల విలువ 30.40 లక్షలు.

ఆమె అఫిడవిట్‌లో తన వద్ద "చేతిలో నగదు" రూ. 69,255 అని, తన బ్యాంకు బ్యాలెన్స్ 13.5 లక్షలు ఉందని చెప్పారు. ఎన్నికల ఖర్చు ఖాతాలో 1.50 లక్షలున్నట్టు పేర్కొన్నారు. 2019%-%20 సంవత్సరానికి గాను ఆమె పన్ను మినహాయింపు ద్వారా 1.8 లక్షలుగా చూపించారు. తన వద్ద 43,837 రూపాయల విలువైన 9 గ్రాముల బంగారం కూడా ఉందని వెల్లడించారు.

## హైదరాబాద్ వచ్చేయండి.. ఓపెన్ ఏఐ సీఈఓకు కేటీఆర్ ఆహ్వానం

- మొదటి పేజీ తరువాయి

ప్రతిపాదన చేశారు. భారత్‌లో తమ తొలి కార్యాలయాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని ఓపెన్ ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్‌కు ఆయన బహిరంగంగా విజ్ఞప్తి చేశారు.

వచ్చే నెలలో శామ్ ఆల్ట్‌మన్ భారత పర్యటనకు రానున్నారు. ఈ సందర్భంగా, భారత్‌లో కృత్రిమ మేధస్సు (%ూ×%) వినియోగం అద్భుతంగా ఉందని, గత ఏడాదితో పోలిస్తే చాట్‌జీపీటీ వాడకం నాలుగు రెట్లు పెరిగిందని ఆల్ట్‌మన్ ఇటీవల 'ఎక్స్' వేదికగా ప్రశంసించారు. ఆయన పోస్ట్‌కు స్పందించిన కేటీఆర్, హైదరాబాద్‌కు రావాల్సిందిగా ఆల్ట్‌మన్‌ను ఆహ్వానించారు. భారత్‌లో కార్యకలాపాలు ప్రారంభించాలనుకుంటున్న ఓపెన్ ఏఐ వంటి సంస్థలకు హైదరాబాద్ సరైన ప్రవేశ ద్వారమని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. దేశంలోనే అత్యంత శక్తివంతమైన ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్ హైదరాబాద్‌లో ఉందని ఆయన నొక్కి చెప్పారు. టీ-హబ్, వీ-హబ్, టీ-వర్క్స్, రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్ (రిచ్) వంటి అగ్రశ్రేణి సంస్థలను ప్రస్తావిస్తూ, ఈ వాతావరణం ఓపెన్ ఏఐ కార్యకలాపాలకు ఎంతగానో దోహదపడుతుందని వివరించారు. ఈ ఏడాది చివర్లోగా భారత్‌లో తమ కార్యాలయాన్ని ప్రారంభిస్తామని ఓపెన్ ఏఐ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పుడు కేటీఆర్ ఆహ్వానం నేపథ్యంలో, సంస్థ తన కేంద్రాన్ని ఎక్కడ ఏర్పాటు చేస్తుందనే విషయంపై ఆసక్తి నెలకొంది.

# పీ సీ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత...




**ఆగస్టు 23 ( సీ కే న్యూస్)**జన్నారం :పొనకల్ గ్రామం లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కోడూరి శేఖర్ కుటుంబానికి పీసీఆర్ పూర్ణచంద్రరావు పౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం 50 కేజీల బియ్యన్ని ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముదుగు ప్రవీణ్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ మాదాడి సరోజన, రవీందర్ రావు, ఫౌండేషన్ సభ్యులు పొనకల్ మాజీ ఎంపిటిసి రాగుల శంకర్, మూల భాస్కర్ గౌడ్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు

# తపస్ ఆధ్వర్యంలో సిపిఎస్ రద్దు కోరుతూ తహసిల్దార్ కి వినతి పత్రం




**ఆగస్టు 23 (సీ కే న్యూస్) చేగుంట :**తపస్ మండల శాఖ అధ్యక్షుడు రావుల వెంకటేష్, ఉపాధ్యక్షుడు మధునాల శ్రీనివాస్ మాట్లాడుతూ,

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు, చేగుంట మండలంలోని వివిధ పాఠశాలలో, సిపిఎస్ రద్దు కోరుతూ నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం తపస్ సంఘము ఆధ్వర్యంలో కొనసాగించడం జరిగిందని, నేటి ప్రభుత్వం మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా పాతపెన్షన్ పునరుద్ధరించాలని,

కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలోనైనా సీపీఎస్ ఉద్యోగుల కష్టాలు తొలగి పోతాయని. సీపీఎస్ రద్దుచేసి పాతపెన్షన్ కల్పిస్తారనే ఉద్దేశంతో వేలాది మంది సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయు లు ప్రత్యేక తెలంగాణ ఉద్యమం లో చురుకుగా పాల్గొన్నారని,నూతనంగా ఏర్పాటు చేయబడిన తెలంగాణ రాష్ట్రములో పాతపెన్షన్ అమలు చేస్తారా? లేక నూతన పెన్షన్ విధానంలోనే కొనసాగు తారా అంటూ అప్పటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం ఒక లేఖ రాసింది. కానీ, అప్పటి ప్రభుత్వం నూతన పెన్షన్ విధానంలోనే తాము కొనసాగుతామంటూ పిఎస్ఆర్డీఎతో ఒప్పందం చేసుకుందని,

తెలంగాణలోని ఏ ఒక్క ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాన్ని కూడా సంప్ర దించకుండానే తెలంగాణ సీపీఎస్ ఉద్యోగులు నూతన పెన్షన్ విధానంలోనే కొనసాగుతారంటూ 2014 ఆగస్ట్ 23 న జీవో ఎం.ఎస్ నెం. 28 ఇచ్చి సీపీఎస్ ఉద్యోగులకు ఉరితాడు వేసింది అని, తెలంగాణ ఉద్యోగుల పాలిట శాపం గా మారిన జీవో నెం.28 రద్దుచేసి నేటి ప్రభుత్వం %శీజూం% ను పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, జిల్లా ఉపాధ్యక్షురాలు బాలిశెట్టి రేఖ, జిల్లా బాధ్యులు పట్లూరి యాదగిరి,మండల ప్రధాన కార్యదర్శి తంగేళ్లపల్లి కృష్ణమూర్తి, మండల ఉపాధ్యక్షురాలు అమరేశ్వరి, మండల బాధ్యులు రాధా, సంధ్యారాణి, మేముల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, రఘుపతి, పీసీ బక్కప్ప, రాజేశ్వర్, ధనుంజయ, షి రిగే శ్రీనివాస్, జగదీశ్వర్, భవాని, శారద, శ్రీవాణి, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ రద్దుకు తపస్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన




**ఆగస్టు 23 (సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట మండల్ కరీంనగర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల తపస్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, ఓ పి ఎస్ విధానాన్ని అమలు చేయాలని తపస్ చేగుంట మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కరీంనగర్ పాఠశాలలో నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ మూర్తి, ప్రధానోపాధ్యాయులు కృపాకర్ రెడ్డి, సంధ్య, వాణి, సునీత,విజయందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు




**నారాయణఖేడ్ నియోజకవర్గం:-సంగారెడ్డి జిల్లా:- (సీ కే న్యూస్)**నారాయణఖేడ్ పట్నంలోడిగ్నిటీ డ్రైవ్ ఫౌండేషన్, వాండరర్స్ బుల్లెటీర్స్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ జిల్లా పరిషద్ హై స్కూల్లో సామాజిక సేవా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేయడంతో పాటు బాలికల పరిశుభ్రత, కెరీర్ గైడెన్స్, వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించారు.

కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, సబ్ కలెక్టర్ ఉమా హారతి, ఎమ్మెల్యే సంజీవరెడ్డి, అడ్వకేట్ చైల్డ్ రైట్స్ అడ్వకేట్ అనుపమ రెడ్డి ,డీఎస్పీ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు చదువులో ముందుకు సాగి సమాజంలో ఉన్నత స్థానాలు సంపాదించాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

# పిసిసి జనహిత పాదయాత్ర ను జయప్రదం చేయండి : ఎంపీ బలరాం నాయక్

- ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో సమీక్షా సమావేశం ఏర్పాటు
- ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి అడ్లూరి

**సి కె న్యూస్ ప్రతినిధి:**

వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పిసిసి జనహిత పాదయాత్రపై ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ జనహిత పాదయాత్ర ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఇంటికీ చేరేలా కృషి చేయాలని నిర్ణయించారు. గ్రామ స్థాయి వరకు ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడమే కాకుండా, వాటి పరిష్కారానికి పార్టీ బలమైన వేదికగా నిలుస్తుందని తెలిపారు.జనహిత పాదయాత్రను ప్రజా ఉద్యమంలా మార్చాలి. ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడు ఉత్సాహంతో పనిచేస్తే కాంగ్రెస్ పార్టీకి లభిస్తున్న ఆదరణ మరింత పెరుగుతుంది అని అన్నారు...

ఈ సమావేశంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య,ఎమ్మెల్యేలు రాజ్ ఠాకూర్,నాయిని రాజేందర్ రెడ్డి,కేఆర్ నాగరాజు,యశస్విని రెడ్డి,ఎమ్మెల్సీలు బసవరాజ్ సారయ్య,శంకర్ నాయక్,వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తదితరులు పాల్గొన్నారు...





# నాడు అధ్వానం నేడు అభివృద్ధి పథం

- ప్రగతి పథంలో కోనాపూర్
- ప్రజా ప్రభుత్వంతో మారుతున్న కోనాపూర్
- కాంగ్రెస్ ప్రభుత్వం లో తీరుతున్న ప్రజల బాధలు





**ఆగస్టు 23 (సీ కే న్యూస్) చేగుంట** :దశబ్దాల గోసలు తీరుతున్న వైనం హర్షం వ్యక్తం చేస్తున్న జనం

ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న పనులు నేడు ప్రజా ప్రభుత్వంలో పరుగులు తీస్తున్నాయి. నాడు ఎవరు పట్టించుకోక అనాధగా కూనరిల్లిన పల్లె, నేడు నిధుల వరదతో ప్రగతి పథంలో పయనిస్తుంది. దశబ్దాల తరబడి పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు నేడు మెరుపు వేగంతో ముందుకు సాగుతున్నాయి. ఇది దౌల్తాబాద్ మండలం కోనాపూర్ గ్రామం ప్రస్తుత పరిస్థితి. మండల కేంద్రానికి 5 కిలోమీటర్ల దూరంలోనే ఉన్నప్పటికీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండేది. కానీ నేడు పరిస్థితి మారింది. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత గ్రామాలలో ప్రజల మౌళిక వసతుల కల్పన పై దృష్టి పెట్టడంతో కోనాపూర్ రూపు రేఖలు మార్చుకుంటుంది. ప్రగతి పథంలో పయనిస్తుంది.

గ్రామాన్ని స్వచ్ఛతకు మారు పేరుగా నిలపడం కోసం మురుగు నీటి కాలువల నిర్మాణం చేపట్టారు. ప్రస్తుతం ఐదు లక్షలతో మురుగు నీటి కాలువ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. వర్షం పడి వరద వస్తే బురదగా మారే గ్రామంలో అంతర్గత రోడ్లు ప్రస్తుతం 7.5 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయ్యింది. గత ప్రభుత్వాలా హయాంలో 19 ఏళ్ళుగా అసంపూర్తిగా ఉన్న బీసీ కమ్యూనిటీ భవనం 5 లక్షల రూపాయల ఎస్డీఎఫ్ నిధులతో దాదాపు పూర్తి కావస్తుంది.

10 ఏండ్లుగా అసంపూర్తిగా ఉన్న గ్రామ పంచాయతీ భవనం 7 లక్షల రూపాయల ఎస్డీఎఫ్ నిధులతో పనులు ప్రారంభమయ్యాయి.

ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు గ్రామంలో తొలి విడతలో అర్హులైన 9 మంది లబ్ధిదారులకు

ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పనులు ప్రారంభం అయ్యాయి.

మారనున్న గ్రామ రూపురేఖలు

నిన్నటి దాక అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న కోనాపూర్, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నుండి దశల వారిగా గ్రామానికి నిధులు వస్తుండటం,గతంలో మొదలై నిలిచిపోయిన పనులు మళ్ళీ మెదలు కావడం, గ్రామం లో మురుగు నీటి కాలువలు,సీసీ రోడ్లు, నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు వస్తుండటంతో గ్రామం యొక్క రూపురేఖలు మారానున్నాయి. మరో కొద్ది రోజుల్లో మిగిలి ఉన్న సీసీ రోడ్ల నిర్మాణం, మురుగు నీటి కాలువల నిర్మాణానికి మరిన్ని నిధులకు ప్రతిపాదనలు పంపారు. వాటితో పాటు గ్రామంలో మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి సైతం ప్రతిపాదనలు పంపారు. త్వరలో నిధులు విడుదల అయ్యే అవకాశం ఉంది. ఇవన్నీ పూర్తి అయితే కోనాపూర్ కోటి వెలుగుల కాంతితో అభివృద్ధి పథంలో దూసుకు పోనున్నది.

**మరిన్ని నిధులకు ప్రయత్నం చేస్తాం**

కోనాపూర్ గ్రామానికి నిధులు వస్తున్నాడం సంతోషకరం.ఇది గ్రామస్తుల సమిష్టి విజయం. అందరం ఏకతాటి మీద ఉండడం వల్లే గ్రామం అభివృద్ధి సాధ్యమవుతుంది.దీనికి తోడు ప్రజా ప్రభుత్వం యొక్క సహకారం మరువలేనిది. రాబోయే కాలంలో మరిన్ని నిధుల కోసం, అభివృద్ధి పనుల కోసం ప్రతిపాదనలు పంపించాం త్వరలో నిధులు వచ్చే అవకాశం. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలుపుకుంటున్నాం

పంచమి గణేష్,
(టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి)

# గౌరవనీయులైన చైర్మన్, తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు, హైదరాబాద్ కు.



**(సీ కే న్యూస్)**

విషయం: మస్జిద్ హాష్మీ (మస్జిద్-ఎ-ఖాదీం), నారాయణ్ ఖేడ్, సంగారెడ్డి కోసం ముతవల్లి విచారణ మరియు పునః నియామకం కొరకు అభ్యర్థన

గౌరవనీయులైన సర్,

1, కింద సంతకం చేసిన డాక్టర్ అబ్దుల్ మజీద్, అత్యంత గౌరవపూర్వకంగా ఈ క్రింది విషయాలను మీ దృష్టికి తీసుకువస్తున్నాము:

1. 1984 నుండి, అప్పటి ముతవల్లి, దివంగత శ్రీ ఖాదర్ సాహబ్ (శ్రీ ముఖ్తాదిర్ తండ్రి) సేవలు నారాయణ్ ఖేడ్‌లోని మసీదు హాష్మీ (మసీదు-ఎ-ఖదీమ్) కోసం చట్టబద్ధంగా మరియు చట్టబద్ధంగా నిర్వహించబడ్డాయి. ఈ సుదీర్ఘ పదవీకాలంలో, ఆయన పరిపాలనపై ఎటువంటి ఫిర్యాదులు లేదా అభ్యంతరాలు తలెత్తలేదు.

2. 2008లో శ్రీ ఖాదర్ సాహబ్ మరణానంతరం, ఆయన కుమారుడు శ్రీ ముఖ్తాదిర్ కుటుంబ బాధ్యత, స్థిరపడిన ఆచారాలు మరియు సంస్థ యొక్క ఉత్తమ ప్రయోజనాలకు అనుగుణంగా మసీదు యొక్క ఆస్తులు మరియు వ్యవహారాలను నిర్వహించడం కొనసాగించారు.

3. దురదృష్టవశాత్తు, మసీదు హాష్మీ (ఖదీమ్) యొక్క ప్రత్యక్ష నిర్వహణను ఆఫీస్ ఇన్‌స్పెక్టర్‌కు అప్పగించాలని బోర్డు %జజుూ% ఇటీవల ఒక లేఖ జారీ చేశారు. ఈ చర్య చట్టవిరుద్ధం ఎందుకంటే ఇది నియమించబడిన కుటుంబం యొక్క దశాబ్దాల చట్టబద్ధమైన సేవలను విస్మరిస్తుంది మరియు దీర్ఘకాలిక నిర్వహణ వ్యవస్థను బలహీనపరుస్తుంది.

4. మసీదు భూములు మరియు ఆస్తులకు సంబంధించి గౌరవనీయ హైకోర్టు ఇప్పటికే ఒక ఇంజక్షన్ ఆర్డర్ జారీ చేసిందని కూడా సమర్పించబడింది. అయినప్పటికీ, అధికారిక లేఖలను దుర్వినియోగం చేయడం ద్వారా దాని నిర్వహణ మరియు ఆస్తులలో జోక్యం చేసుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి, ఇది చాలా అభ్యంతరకరం.

5. ఆ లేఖలో జప్తు చేయబడిన ఆస్తుల గురించి ప్రస్తావించలేదు, కానీ వాటిని చట్టవిరుద్ధంగా సంపాదించడానికి ఉపయోగిస్తున్నట్లు కనిపిస్తోంది, ఇది న్యాయానికి విరుద్ధం మరియు వక్ఫ్ రక్షణ చట్టాలను ఉల్లంఘించడం.

6. ముతవల్లిగా నేను వక్ఫ్ బోర్డుకు వక్ఫ్ నిధిని క్రమం తప్పకుండా చెల్లిస్తూ, అన్ని బాధ్యతలకు పూర్తిగా కట్టుబడి ఉన్నానని నిరూపించుకుంటున్నానని పేర్కొనడం కూడా సందర్భోచితం. వక్ఫ్ ఆస్తులను కాపాడటంలో మరియు ముతవల్లిగా నా విధులను నమ్మకంగా నిర్వర్తించడంలో నేను అత్యంత నిజాయితీ మరియు విధేయతతో నిరంతర సేవలను అందించానని కూడా నేను సమర్పించాను.

పైన పేర్కొన్న వాస్తవాల దృష్ట్యా, మీ గౌరవనీయ కార్యాలయాన్ని నేను చాలా వినయంగా కోరుతున్నాను:

నారాయణ్ ఖేడ్. మస్జిద్ హాష్మీ (మస్జిద్-ఎ-ఖదీమ్) వ్యవహారాలపై న్యాయమైన విచారణ జరపండి

: ప్రత్యక్ష నిర్వహణ అనే చట్టవిరుద్ధమైన ఉత్తర్వును రద్దు చేసి పక్కన పెట్టండి. డాక్టర్ అబ్దుల్ మజీద్, నన్ను ముతవల్లిగా తిరిగి నియమించండి, తద్వారా సరైన నిర్వహణ అంతరాయం లేకుండా కొనసాగుతుంది.

న్యాయం మరియు వక్ఫ్ ఆస్తుల రక్షణ దృష్ట్యా మీ దయగల మరియు అత్యవసర జోక్యం హృదయపూర్వకంగా కోరుతున్నాము.

శుభాకాంక్షలు, 23/8/2

మీ నమ్మకంగా,

డా. అబ్దుల్ మజీద్, ముతవల్లి, మస్జిద్ హాష్మీ (మస్జిద్-ఎ-ఖదీమ్), నారాయణఖేడ్, %ాతీఎ.

1. సుస్తఫికుల్ అరయన్‌ఖేడ్ మరియు రావన్ అల్లె అచిర్‌ల కోసం సుయోమల్లాడ్‌ను హెూంబ్రే మిలాకు కాపీ చేయండి.



**మంచిర్యాల జిల్లా // ఆగస్టు 23 ( సీ కే న్యూస్)**

హాజీపూర్ మండలం దొనబండ పెట్రోల్ పుంపు ఆవరణలో కరెంటు షాక్ తో ఆవునూరి లింగయ్య (55) సం" అనే వ్యక్తి మృతి చెందగా, బుర్ర వెంకటేష్ (34) అనే వ్యక్తి కి స్వల్ప గాయాలు అయ్యాయి.

మృతుడు లింగయ్య ఫంక్షన్ హాల్ లో వాచ్ మెన్ గా పనిచేస్తున్నాడు.

# ప్రభుత్వ నిర్ణయాలతో రియల్ ఎస్టేట్ రంగం కుదేలు

- మార్కెట్ వ్యాల్యూ పెంచితే స్టాంప్ డ్యూటీ తగ్గించాలి
- రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్



**సి కె న్యూస్ ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాలతో రియల్ ఎస్టేట్ రంగం కుదేలవుతుందని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కుడ కుడ లో ఆ సంఘం సభ్యులకు గుర్తింపు కార్డులు అందజేసి మాట్లాడారు. ఎంతోమంది రియల్ ఎస్టేట్ రంగంపై ఆధారపడిన నిరుద్యోగులు గత రెండేళ్లుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూముల రేట్లు ప్రభుత్వం మూడు రేట్లు పెంచితే రియల్ ఎస్టేట్ వ్యాపారులు, సామాన్య బిల్డర్లు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం ఇలాంటి కఠిన నిర్ణయాలు తీసుకోవడం ఆపకపోతే రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసనలు తెలియజేస్తామని చెప్పారు. చిన్న చిన్న ప్లాట్లు, భూములు అమ్ముకునే వారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని పేర్కొన్నారు. మార్కెట్ వ్యాల్యూ పెంచితే స్టాంప్ డ్యూటీ ఫీజు తగ్గించాలని డిమాండ్ చేశారు. గతంలో ఎల్ఆర్ఎస్ కొరకు పదివేల రూపాయలు చెల్లించిన వారి విషయంలో ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సబ్ రిజిస్టార్ కార్యాలయాలు శిథిలావస్థలో ఉన్న వాటిని గుర్తించి నూతన భవనాలు నిర్మించి పూర్తిస్థాయిలో సిబ్బందిని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సర్వర్ డౌన్ మూలంగా చలాన్లు ఫెయిల్ అవుతున్నాయని అన్నారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ ఉపాధ్యక్షుడు మహంకాళి ప్రణీత్ కు జన్మదిన వేడుకల సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు, జలగం సత్యం గౌడ్, జిల్లా గౌరవ సలాహెూదరుడు, దేవత కిషన్ నాయకు జిల్లా ప్రధాన కార్యదర్శి, వెన్న శ్రీనివాస్ రెడ్డి, రియల్ ఎస్టేట్ జిల్లా ఉపాధ్యక్షుడు, %ంఎ% బాబా, బండారు రాజా, జిల్లా కోశాధికారి పాల సైదులు,షేర్ సుధాకర్ రెడ్డి పంతంగి శ్రీనివాస్ గౌడ్, పంతంగి దశరథ, మధిరాల సతీష్, బొడ్ల రమేష్, నిరంజన్, శోభన్ రాజిరెడ్డి, జిల్లా కార్యదర్శి కంభంపాటి అంజయ్య గౌడ్, పట్టణ కార్యదర్శి ఐతగాని మల్లయ్య గౌడ్, సహాయ కార్యదర్శి ఆకుల మారయ్య గౌడ్, సారగండ్ల కోటేశు, తాండూ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సృజనాత్మక కార్యక్రమాలలో పాల్గొనడానికి ప్రోత్సహించచమే బ్యాగ్ లెస్ డే ముఖ్య ఉద్దేశం . .....

- అనుదీప్ దురిశెట్టి
- జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి నెల నాలుగో శనివారం బ్యాగ్ లెస్ డే అమలు
- మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం
- విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు అవకాశం
- స్థానిక ఇందిరనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి, బ్యాగ్ లెస్ డే కార్యక్రమంలో విద్యార్థుల నైపుణ్యాలను తిలకించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఆగస్టు -23:** విద్యార్థుల్లో అభిరుచి, ఆసక్తిని బట్టి ఆటలు, సంగీతం, నృత్యం, కళలు, ఇతర సృజనాత్మక కార్యక్రమాలలో పాల్గొనడానికి ప్రోత్సహించడమే బ్యాగ్ లెస్ డే ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. పిల్లలకు చదువుల ఒత్తిడిని తగ్గిస్తూ, ఏకాగ్రతను పెంచుతూ ఉల్లాసపూరిత వాతావరణం ఉండేలా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని కలెక్టర్ అన్నారు.

శనివారం, నెలలో నాలుగవ శనివారం నిర్వహించే బ్యాగ్ లెస్ డే కార్యకమంలో భాగంగా స్థానిక ఇందిరనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. విద్యార్థులు కాగితపు బొమ్మలు పూలతో కలిపి చేసిన పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలకడంతో కలెక్టర్ మురిసిపోయారు. పిల్లలు తయారు చేసిన గ్రీటింగ్ కార్డ్స్, పోస్టర్ డిజైనింగ్, ఫజిల్స్ సాల్వింగ్, పేపర్ తో చేసిన పలు ఆకృతులను కలెక్టర్ తిలకించారు. నృత్యం, సంగీతం, పలు గీతాలు, గేయాలాపన, ప్రసంగాలు వంటి ప్రదర్శనలను ఆస్వాదించారు. ముఖ్యంగా మట్టి, పిండితో వినాయక విగ్రహాలు తయారు చేసిన విద్యార్థుల సామర్థ్యాన్ని కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులపై పుస్తకాలు, హెూంవర్క్ బరువును తగ్గించి, ఆటపాటలు, క్రీడలు, కళలు, పర్యావరణ పరిరక్షణ అవగాహన, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనేందుకు వీలు కల్పించడం, చదువులపై ఏకాగ్రత పెంచడమే ప్రధాన లక్ష్యమని అన్నారు. విద్యార్థులు తమ బరువైన బ్యాగులను నెలలో ఒక్కసారైనా పాఠశాలలకు తీసుకెళ్లకుండా ఆనందాన్ని కలిగించేందుకు వీలును బట్టి మ్యూజియం, చారిత్రక ప్రదేశాలు, ప్రభుత్వ కార్యాలయాల సందర్శన, సైన్స్ ప్రయోగాలు, విద్యపై స్కిట్, పతంగుల తయారీ, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, గణిత కార్నర్, రంగోలి, మోడల్ ఎన్నికలు, మాక్ అసెంబ్లీ, ఆర్థిక లావాదేవీల నిర్వహణ, బేస్డ్ లెర్నింగ్, ఆటలు, సంగీతం, నృత్యం, కళలు, ఇతర సృజనాత్మక కార్యక్రమాలలో పాల్గొనడానికి విద్యార్థులకు అవకాశం లభిస్తుందని తెలిపారు.

విద్యార్థులు తమ ఉత్తమ రచనలను కళాత్మక రూపంలో ప్రదర్శించడానికి ఆసక్తిగా పాల్గొంటారని, సెలవుదినానికి ముందు రోజు విద్యార్థులు సంతోషంగా ఉండటం చాలా బాగుంటుందని అన్నారు. సమూహంగా నైపుణ్య కార్యకలాపాలలో పాల్గొనడం ద్వారా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తోడ్పాటు కలుగుతుందని తెలిపారు. ప్రతి నెలలో నాలుగో శనివారం జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో బ్యాగ్ లెస్ డే గా అమలు చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పండుగలు, సంప్రదాయాల పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతగా వినాయక చవితి పండుగ రోజున మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందామని కలెక్టర్ కోరారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో కాలుష్యానికి కారణమయ్యే, ప్రజలకు ఇబ్బందులు సృష్టించే పద్ధతులను పక్కన పెట్టి, పర్యావరణ హిత మట్టి గణపతులకు ప్రాధాన్యమిద్దామని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపునిచ్చారు. కలెక్టర్ సందర్శన సమయంలో ఉపాధ్యాయులు, విద్యా శాఖ అధికారులు, తదితరులు ఉన్నారు.

## మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి గారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 23.**
అల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకటరెడ్డి
(ఐలు) జిల్లా కమిటీ సంతాపం
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ.

మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి మరణం పట్ల ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు)జిల్లా కమిటీ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తుందని (ఐ లు) రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు కుక్కలు సోమయ్య, అధ్యక్షులు బొల్లెపల్లి కుమార్, తో కలిసి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. సురవరం సుధాకర్ రెడ్డి తన చిన్ననాటి నుండి ప్రజా సమస్యలు తీసుకుని పనిచేస్తూ తన జీవితాంతం మొత్తం ప్రజాసేవకే అంకితం చేసిన మహనీయుడు అని వారు కొనియాడారు సుధాకర్ రెడ్డి గారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు సాగాలని వారు అన్నారు ఇవే వారి ఇచ్చే నిజమైన నివాళి అని వారు అన్నారు

## ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్ష.

చలో ఇంద్రపార్క్ ఈనెల 25న ఆర్ కృష్ణన్న చేపడుతున్న సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలి



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 23.**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలి లేకుంటే యుద్ధమే
బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్
పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్
భువనగిరి జిల్లా వలిగొండ మండలం.

బీసీలకు స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు కల్పించాలని ఈ నెల 25న ఇందిరాపార్కు వద్ద బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణన్న చేపడుతున్న సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని భువనగిరిలో విద్యార్థులతో కలిసి కరపత్రం ఆవిష్కరించారు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్, సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య, జిల్లా ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు సింగనబోయిన మల్లేశం పాల్గొన్నారు

వారు మాట్లాడుతూ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చినవన్నీ అమలు చేయాలి స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలకు పోవాలి లేకపోతే యుద్ధమే బీసీలు అంటే కేవలం ఓట్లు వేసే యంత్రాలుగానే భావిస్తున్నార మ్మెల్యేలు మీరే ఎంపీలు మీరే ముఖ్యమంత్రి మీరే బీసీలు సర్పంచులు అయితే కూడా ఓర్లేరా ఇదేనా మీ ప్రజాపాలన బీసీలు రాజకీయంగా 14% దాటలే ఉద్యోగ పరంగా 12% దాటలేదు 60 శాతం ఉన్న బీసీలకు 79 సంవత్సరాలుగా అన్యాయమే జరుగుతుంది బిల్లుల అమలు విషయమై ప్రజా పోరాటంతో పాటు న్యాయపోరాటం కూడా చేయాల్సి ఉంది. రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన రెండు బీసీ బిల్లులు గవర్నర్ వద్ద పెండింగులో వున్నాయి. మూడు నెలలు గడిచిపోయింది. ఆ బిల్లులను వారు తిరస్కరించడం గాని ఆమోదించడం గాని చేయలేదు. గతంలో ఇదే మాదిరి తమిళనాడు ప్రభుత్వం బిల్లులను గవర్నర్ కు పంపినప్పుడు గవర్నర్ సుదీర్ఘకాలం పాటు పెండింగ్ లో పెట్టడం జరిగింది. ఈ విషయంలో తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టుకు పోవడం జరిగింది. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం బిల్లు అంగీకరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని ఈనెల 25వ తేదీన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణన్న చేపట్టే సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని కోరారు ఈ సమావేశంలో సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య,జిల్లా ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు సింగనబోయిన మల్లేశం, శ్రీరామ్, వైష్ణవి, భాస్కర్, శిరీష, ఉమా, మహాలక్ష్మి, రమణ, రమాదేవి, ఉష్రశ్రీ తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ దేశాన్ని దోచుకుంటోంది

- దేశాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం
- వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య
- పీసీసీ జనహిత పాదయాత్ర సమీక్ష సమావేశంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**సి కె న్యూస్ ప్రతినిధి:** దేశానికి రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అయితే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళుతుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హనుమకొండ డీసీసీ భవన్‌లో జరిగిన తెలంగాణ పీసీసీ జనహిత పాదయాత్ర సమీక్షా సమావేశంలో మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ధనసరి సీతక్క, ఉమ్మడి వరంగల్ జిల్లా శాసనసభ్యులతో కలిసి వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ... బీజేపీ దేశాన్ని దోచుకుంటుందని అన్నారు. ఓటు హక్కును లాక్కొని దొంగ దారిన మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తోంది అని ఎంపీ విమర్శించారు. ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ గారు 25.08.2025 రోజున సాయంత్రం 04.00 గంటలకు,
వర్ధన్నపేట మండలం, ఇల్లంద మార్కెట్ నుండి వర్ధన్నపేట టౌన్ అంబేద్కర్ సెంటర్ వరకు పాదయాత్ర చేయనున్నారని తెలియజేశారు. ఈ పాదయాత్రకు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజాప్రతినిధులు, నాయకుడు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వరంగల్ నగర అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఇప్పటికే 6 వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించడంతో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. వరంగల్‌ను స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. రానున్న 2029 ఎన్నికల్లో రాహుల్ గాంధీ గారిని ప్రధానిని చేయడం కోసం ప్రతి ఒక్క కార్యకర్త ఒక్కో సైనికుల్లా కృషి చేయాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య పిలుపునిచ్చారు.

## పాఠశాల విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా బ్యాగ్ లెస్ డే నిర్వహణ....

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- క్విజ్, సమకాలీన అంశాలపై డిబేట్లు, సదస్సులు, క్రీడా పోటీల నిర్వహణ
- బ్యాగ్ లెస్ డే సందర్భంగా పిల్లలు సరదాగా గడిపేలా చర్యలు
- బ్యాగ్ లెస్ డే లో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ను సందర్శించిన జెడ్పిహెచ్ఎస్ వివి పాలెం విద్యార్థులు



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఆగస్టు -23:** పాఠశాల విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా ప్రతి నాల్గవ శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాగ్ లెస్ డే నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శనివారం బ్యాగ్ లెస్ డే లో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ను సందర్శించడానికి వచ్చిన జెడ్పిహెచ్ఎస్ వివి పాలెం 6 నుంచి 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కలిసారు.

బ్యాగ్ లెస్ డే సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా విద్యా శాఖ అధికారి కార్యాలయం, ట్రెజరీ, ఇతర శాఖలకు వెళ్లి పిల్లలు విజిట్ చేసి వాటి పని తీరును తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిల్లలతో మాట్లాడి సమీకృత జిల్లా కలెక్టరేట్ సందర్శనలో ఏమేమి గ్రహించారో అడిగి తెలుసుకున్నారు. ఖమ్మం జిల్లాలో నేడు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాగ్ లెస్ డే అమలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇక నుంచి ప్రతి నెలా 4వ శనివారం జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాగ్ లెస్ డే జరుగుతుందని అన్నారు. బ్యాగ్ లెస్ డే రోజున పాఠశాలల్లో క్విజ్, సమకాలీన అంశాలపై డిబేట్లు, సదస్సులు, క్రీడా పోటీల నిర్వహణ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. కూరగాయల మార్కెట్ల సందర్శన, సర్వే నిర్వహణ, బుక్ ఫేర్ నిర్వహణ వంటి వివిధ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. స్థానిక నైపుణ్యాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వృత్తిపరమైన, వివిధ పనులకు సంబంధించిన నైపుణ్యాలపై ఉన్నత తరగతి విద్యార్థులకు అవగాహన, అనుభవం కల్పించేలా కార్యక్రమాల అమలుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. బ్యాగ్ లెస్ డే సందర్భంగా పిల్లలు సరదాగా, ఉల్లాసంగా గడిపేలా మంచి కార్యక్రమాలను రూపొందించి అమలు చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీచర్లకు తెలిపారు. బ్యాగ్ లెస్ డే లో భాగంగా పిల్లలకు పాఠశాలలో పాఠ్యంశాల బోధన కాకుండా ఆటలు, ఇతర వినోద కార్యక్రమాలు, సామాజిక ప్రోగ్రాం, నైపుణ్య శిక్షణ వంటి వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. తరగతి గది బోధనకు బదులుగా ఆచరణాత్మక, ఇంటరాక్టివ్ కార్యకలాపాలపై దృష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారిణి నాగ పద్మజ, జెడ్.పి.హెచ్.ఎస్. వివి పాలెం హెడ్మాస్టర్ శ్రీమన్నారాయణ, ఉపాధ్యాయులు ఏ. రమాదేవి, డోరిస్, శైలజ, మాధవి, దాస్, వెంకటేశ్వర్లు నగేష్, నాగులు, పుల్లయ్య, పిఈటి ఆదర్ష్ కుమార్, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగు పై మంత్రి తుమ్మల సమీక్ష

- సిద్ధిపేట్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఓపెనింగ్ ఏర్పాట్లపై మంత్రి సూచనలు
- ఆయిల్ పామ్ రైతులకు అందుబాటులోకి నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో దాదాపు రూ.300 కోట్లతో ఆయిల్ పామ్ తయారీ పరిశ్రమ



**సి కె న్యూస్ ప్రతినిధి:** డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఆయిల్ ఫెడ్ అధికారులతో మంత్రి తుమ్మల సిద్ధిపేట ఆయిల్ పామ్ ప్యాక్టరీ ఓపెనింగ్ సంబంధించిన ఏర్పాట్లపై ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగ రాఘవ రెడ్డి తో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో దాదాపు రూ.300 కోట్లతో ఆయిల్ పామ్ తయారీ పరిశ్రమ నిర్మాణం పూర్తై ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. ప్రారంబోత్సవానికి సంబంధించి ఏర్పాట్లను లోటుపాట్లు లేకుండా చూసుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ విస్తరణ పురోగతిని వేగవంతం చేయాలని ఆయిల్ ఫెడ్ అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. ఆయిల్ పామ్ సాగుపై నెలవారీగా సమీక్షలు నిర్వహించాలని తెలిపారు. రైతులకు బిల్లుల చెల్లింపులో జాప్యం జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రాఘునందన్ రావు,ఆర్టీకల్చర్ ఎండీ శ్రీమతి యాస్మీన్ భాషా ఐ.ఎ.ఎస్,ఆయిల్ ఫెడ్ ఎండి శంకరయ్య,ఒ.ఎస్.డి.కిరణ్ కుమార్,ఈడీ ప్రశాంత్ కుమార్,జనరల్ మెనేజర్ సుధాకర్ రెడ్డి,ప్రాజెక్ట్ మెనేజర్ శ్రీకాంత్ రెడ్డి,మెనేజర్లు తిరుమలేశ్వర్ రెడ్డి, హెచ్.ఆర్. మెనేజర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సురవరంకు ఘన నివాళి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 23,** సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి (83) అనారోగ్యం తో శుక్రవారం హైద్రాబాదులోని ఓ ప్రైవేటు ఆస్పత్రి లో మృతిచెందారు. సుధాకర్ రెడ్డి మృతిపట్ల సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో ఘననివాళు లర్పించారు. శనివారం సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో నాయకులు కార్యకర్తలు సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూల మాలలువేసి నివాళులర్పించి అయన కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి రాజకీయ, సామజిక జీవితమంతా ప్రజల సమస్యల కోసం, అసంఘటిత రంగ కార్మికులు, గిరిజనులు, సింగరేణి కార్మికులు, రైతుల హక్కులకోసం అంకితం చేశారని, సమాజంలో అసమానతలపై, దోపిడీ వ్యవస్థలపై అలుపెరగని పోరాటం సాగించారని పేర్కొన్నారు. విద్యార్థి ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించి అంచెలంచెలుగా జాతీయ నాయకుడిగా ఎదిగారని, తొమ్మిదేళ్లపాటు సిపిఐ ప్రధాన కార్యదర్శిగా పని చేసిన అయన వామపక్ష ఐక్యతకు కృషిచేశారని, దేశంలో ఆర్థిక అసమానత, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణకోసం పోరాటం సాగించారని కొనియాడారు. రెండు పర్యాయాలు పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికైన సురవరం చట్ట సభలో ప్రజల వానిని బలంగా వినిపించి సమస్యల పరిస్కారంలో ప్రముఖపాత్ర పోషించారన్నారు. నిబద్ధత, నిరాడంబర జీవనశైలికి సువరవం ప్రతిరూపమని, అయన పోరాట చరిత్ర నేటితరం యువతకు, వామపక్ష కార్యకర్తలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని, అయన ఆశయాల సాధనకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సలిగంటి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, వంగ వెంకట్, రమణమూర్తి, గెద్దాడు నగేష్, భూక్య శ్రీనివాస్, యాంర్డ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్ తో పాఠశాల వర్కర్ మృతి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / మణుగూరు ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఆగస్టు 23,** మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని రాజుపేట ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ప్రైవేటు వర్కర్ భూక్య గౌరీ విద్యుత్ షాక్ తో శనివారం మృతి చెందడం జరిగింది. పాఠశాలలో నీటి సరఫరాలకు సంబంధించిన నీటి బోరుకు కనెక్షన్ పెట్టే క్రమంలో అకస్మాత్తుగా విద్యుత్తు రావడంతో విద్యుత్ షాక్ తగిలి మృతి చెందింది తదుపరి వివరాలు తెలియాల్సి ఉన్నాయి.

# శిరసనగండ్ల కృష్ణయ్య మృతి బాధాకరం

- కృష్ణయ్య మృతి పార్టీకి లోటు
- బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



సి కె న్యూస్ ప్రతినిధి:డిండి మండలం దాసరి నెమీలిపూర్ గ్రామ శాఖ నాయకులు శిరసనగండ్ల కృష్ణయ్య మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శనివారం దాసరి నెమీలిపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన కృష్ణయ్య కుటుంబ సభ్యులకు పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణయ్య మృతి పార్టీకి లోటు అని ఆయన అన్నారు.కృష్ణయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.కృష్ణయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.
ఆయన వెంట
మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ జహంగీర్,జీ.మాధవరెడ్డి కామోజు నరేష్, ప్రవీణ్ రావు,ఎస్ కె బషీర్, శ్రీను తదితరులు ఉన్నారు.

# నూతన గ్రంథాలయాల భవనాల నిర్మాణానికి సహకరించండి.


- కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 23, జిల్లాలోని చంద్రుగొండ దమ్మపేట మండల కేంద్రాల్లో నూతన గ్రంథాలయ భవనాల నిర్మాణం కొరకు సహకరించాలని కోరుతూ జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు వినతి పత్రం అందజేశారు. ప్రస్తుత రోజుల్లో గ్రంథాలయాలకు మరింత ఆదరణ పెరిగిందని, పోటీ పరీక్షలకు సిద్ధపడే యువత పెద్ద ఎత్తున గ్రంథాలయాల పై ఆధారపడి చదువుకుంటున్నారని చెప్పారు. వారికి సరైన వసతులు కల్పిస్తే మరింతగా అభివృద్ధి పథం లో సాగేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. దీనిపై స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ సమన్వయం తో ముందుకు సాగుతూ నూతన భవనాలను నిర్మించుకుందామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ వాసం రాణి,మండల నాయకులు వాసం శ్రీను, చిన్ని, చెట్టి యువజన నాయకులు, భవన నిర్మాణ దాత కక్కిరాల రమేష్,చిట్టిబాబు, పగడాల రాంబాబు, అత్తులూరి రాంబాబు మాజీ సర్పంచ్, శివ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి అనేక మంది ప్రజా ఉద్యమకారులు అందించిన సురవరం.

- విద్యార్థి నాయకుడి నుంచి అఖిల భారత నాయకుడిగా ఎదిగిన సుధాకర్ రెడ్డి.
- సురవరం ఆశయాలు, ఆలోచనలు ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతినబూనుదాం.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 23,కొత్తగూడెం : పీడిత, తాడిత ప్రజల పక్షాన పోరాడేందుకు అనేక మంది ప్రజా ఉద్యమ నాయకులను దేశానికి అందించిన ఉత్తమమైన నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి అని అయన మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి శు క్రవారం హైద్రాబాదులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆరోగ్యం క్షీణించి మృతిచెందారు. అయన మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబ సభ్యుల కు సానుభూతి ప్రకటించిన అనంతరం సుధాకర్ రెడ్డి పార్టీకి, ప్రజలకు అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్బంగా సాబీర్ పాషా మాట్లాడుతూ తెలంగాణ మట్టిలోనుంచి ఉద్భవించి, విద్యార్థి నాయకుడి నుంచి అఖిల భారత నాయకుడిగా ఎదిగి నాయకుడు సుధాకర్ రెడ్డి అని, విద్యార్థి నాయకుడిగా పనిచేస్తూనే అనేక మందిని ప్రగతిశీల సమాజ నిర్మాణానికి పోరాడే నాయకులుగా తీర్చిదిద్దిన నాయకుడు సురవరం అని కొనియాడారు. కమ్యూనిస్టు నాయకుడిగా ప్రజా పోరాటాల్లోనూ, ప్రజల పక్షాన పార్లమెంటులోనూ తన వానిని వినిపించి పరిపూర్ణమైన నాయకుడిగా తన జీవితాన్ని గడిపాడని, కార్మికులు, కర్షకులు, పేదల హక్కుల సాధనకోసం, సంక్షేమం కోసం అయన చేసిన పోరాటాలు కొత్త తరాలకు ప్రేరణగా నిలుస్తాయన్నారు. ఆర్థిక, సామాజిక, అసమానతలు లేని భారతావని నిర్మాణం కమ్యూనిస్టు పార్టీతోనే సాధ్యమవుతుందని, ప్రపంచంలో మార్క్సిజం, కమ్యూనిజం తప్ప మరొక సైద్ధాంతిక సిద్ధాంతేమేది సమాజంలో అంతరాలను తొలగించలేదని నమ్మి, ఆ వాస్తవాన్ని అనేక మందికి నాయకులకు అందించిన నాయకుడు సుధాకరరెడ్డి అని అన్నారు. కుల, మత, విద్వేషం లేని ఐక్య సామాజిక జీవనం గడపాలని కోరుకున్న నిజమైన దేశభక్తికలిగిన నాయకుడు సురవరం అని అన్నారు. అయన భౌతికంగా దూరమైనా అయన ఆలోచనలు, ఆశయాలు, అయన బాటలో నడుస్తూ వాటిని ముందుకు తీసుకెళ్లడమే కమ్యూనిస్టు కార్యకర్తల కర్తవ్యమని అన్నారు. దేశ ప్రజాస్వామ్యాన్ని, సమైక్యతను, రాజ్యాంగాన్ని కాపాడే పోరాటాలను ఉధృతం చేయడమే ఆయనకిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. మరణాంతరం కూడా తన శరీరం, తన జీవితం మొత్తం భారతీయ సమాజానికి అందించిన నాయకుడు సుధాకర్ రెడ్డి అని, నేటితరం యువతరానికి అయన స్ఫూర్తి, ఆ స్ఫూర్తిని కొనసాగించేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి అంగ్రభాగాన నిలిచి ముందుకెళుతుందని సాబీర్ పాషా స్పష్టం చేశారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి...





- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 23,ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. శనివారం ఐడిఓసీ కార్యాలయంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, అగ్నిమాపక, విద్యుత్, మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీ చర్యలు తీసుకావాలని అన్నారు. అన్ని గణేష్ మండపాలను తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు, వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ముందస్తుగా గణేష్ మండలి నిర్వాహకులు పూర్తి వివరాలు అందించాలని, ఇది ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, మండల స్థాయిలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు మొదటి రోజు నుండి నిమజ్జనం వరకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రశాంత వాతావరణం లో అవాంఛనీయ సంఘటనలు తావు లేకుండా నిర్వహించాలని చెప్పారు. మండపాలకు విద్యుత్ ఏర్పాటుకు తప్పని సరిగా విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలని చెప్పారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలుపై విద్యుత్ అధికారులు మండపాల్లో ఆడిట్ నిర్వహించాలని చెప్పారు. విద్యుత్ తీగలకు తగల కుండా ఎత్తు తక్కువ ఉండే విగ్రహాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. మండపాల్లో మైక్ ఏర్పాటుకు పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలని చెప్పారు. మన జిల్లా నుండే కాకుండా ఇతర జిల్లాల నుండి నిమజ్జనానికి విగ్రహాలు వచ్చే అవకాశం ఉన్నందున యంత్రాంగం సూచించిన ప్రాంతాల్లో మాత్రమే అత్యంత భద్రత మధ్య నిమజ్జన కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ప్రణాళిక రూపొందించు కోవాలని, గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని చెప్పారు. నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వినాయక నిమజ్జనానికి వినియోగించే వాహనాలను ముందస్తుగా రవాణాశాఖ అధికారి నుండి ధ్రువీకరణ తీసుకోవాలని చెప్పారు. ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన మేర బందోబస్తు ఏర్పాటు చేయాలని, గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టు దిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాట్లుచేయాలని కలెక్టర్ సూచించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తి పాటలు మాత్రమే వినిపించాలని, మతాలు, వర్గాల మనోభావాలను గౌరవించాలని చెప్పారు. అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని, గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా ఎలాంటి రెచ్చగొట్టే అంశాల జోలికి వెళ్లవద్దని, శాంతి భద్రతల కు విఘాతం కలగకుండా జిల్లా యంత్రాంగాని కి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా క్రేన్లు వినియోగించాలని, గణేష్ నిమజ్జనం జరిగే ప్రదేశాలలో గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సహకారంతో కలిసికట్టుగా పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని చెప్పారు. భక్తులకు అందించే స్వామి వారి ప్రసాదాలకు ప్లాస్టిక్ వస్తువులు వినియోగించొద్దని పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని చెప్పారు. వ్యర్థాలు వేసేందుకు డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించాలని, రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసే విగ్రహాలు పర్యావణానికి హాని కలిగిస్తాయన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో ఉచిత మట్టిగణపతులు పంపిణీ చేయనున్నామని, ప్రజలు మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.
ఈ సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాళ్ శ్రేష్ఠ, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ విద్యా చందన,డిపిఓ చంద్రమౌళి, డీఎంహెచ్ఓ విజయలక్ష్మి, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, కొత్తగూడెం, ఆర్డీవో మధు,మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు... ఈ సమావేశం లో కొత్తగూడెం గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి దారా రమేష్, కోశాధికారి వందనపు శ్రీధర్, జి. సత్యనారాయణ, కొల్లు పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు పండగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి.



- గణేష్ నవరాత్రుల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులందరూ పటిష్టమైన చర్యలు చేపట్టాలి.
- శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.
- నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 23,జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. రాబోయే గణేష్ నవరాత్రుల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేయాలని సూచించారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో నియమ నిబంధనలను గురించి వివరించి వాటిని పాటించేలా చేయాలని తెలిపారు.శోభాయాత్ర సమయాలలో డీజేలు పెట్టడం,టపాసులు కాల్చడం వంటివి నిషేధమని గణేష్ ఉత్సవ్ కమిటీ వారికి తెలియజేయాలని సూచించారు.సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలగకుండా శోభాయాత్ర సమయంలో పకడ్బందీగా ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లను చేయాలని తెలిపారు.అనంతరం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు,మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో మరియు వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు.ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి, భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.మద్యం సేవించి వాహనాలను నడుపుతూ, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.
ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ , పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి మరియు జిల్లాలోని సిఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మణుగూరు ఏరియా పర్యటించిన సింగరేణి డైరెక్టర్ పి పి కె వెంకటేశ్వర్లు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 23,సింగరేణి డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ ) పి పి కె వెంకటేశ్వర్లు ఏరియా జిఎం దుర్గం రాంచందర్ తో కలిసి శనివారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. తొలుత పగిడేరు సింగరేణి జియో థర్మల్ విద్యుత్ ప్లాంట్ సందర్శించారు. ప్రస్తుతం ఉత్పత్తి సామర్థ్యం 20 కిలో వాట్స్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్య పెంపుకు అవకాశాలు పరిశీలించాలని సంబంధిత అధికారులతో సమాలోచనలు జరిపారు. అనంతరం పీ కే ఓసి 4 సందర్శించారు వర్షాల కారణంగా ఉపరితల గనుల లోకి చేరిన వర్షపు నీటిని వీలైనంత త్వరగా నీటి పంపులతో బయటకు ఎత్తి పోయాలని బొగ్గు ఉత్పత్తి ఆటంకాలు అవాంతరాలు నివారించాలని యంత్ర సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని ఉత్పత్తి లక్ష్యాల సాధనకు సమిష్టి కృషి చేయాలని పని గంటలు పూర్తిస్థాయి సద్వినియోగ పరచుకోవాలని ఆయన అధికారులు ఆదేశించారు. అనంతరం ఏరియా అధికారులతో కలిసి మణుగూరు ఓసి నీ కూడా సందర్శించారు బొగ్గు రవాణాకు సంబంధించి ఎలాంటి ఆటంకాలు లేకుండా తగుచర్యలు చేపట్టాలని అధికారులను ఆయన ఆదేశించారు.

# కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు

**సిపిఐ జిల్లా నాయకులు గుగులోతు రామ్ చందర్**

సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్)

ఆగస్టు 23,సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు గుగులోతు రామ్ చందర్ ఆధ్వర్యంలో కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి కి ఘన నివాళి అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు టేకులపల్లి మండల సమితి తరపున ప్రగాఢ సానుభూతి వ్యక్తం తెలియజేస్తూ గుగులోతు రామ్ చందర్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అగ్ర నేత మాజీ జాతీయ కార్యదర్శి నల్లగొండ జిల్లా రెండు పర్యాయాలు పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు అని అన్నారు , అనునిత్యం ప్రజల గురించి ఆలోచించి వారి కోసమే పనిచేసిన సుధాకర్ రెడ్డి ఇంక లేరు అంటే నమ్మలేకపోతున్నానీ అన్నారు . కమ్యూనిస్టు పార్టీలో అంచలంచలుగా ఎదిగి సిపిఐ జాతీయ కార్యదర్శి స్థాయికి చేరారు. ఏ పదవిలో ఉన్న విలువలతో రాజీ పడకుండా విద్యార్థి ఉద్యమ నాయకుడిగా. కార్మిక నాయకుడిగా. ఉద్యమ నేతగా క్రియాశీలక నాయకుడు అని అన్నారు . ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండల సహాయ కార్యదర్శి ఐత శ్రీరాములు గుగులోతు శ్రీను మల్లయ్య శ్యాం బాబు ప్రసాద్




చింటూ సోనీ హాంజీ సంతోషమా తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఆగస్టు 20 నుండి ఆగస్టు 31 వరకు పోస్ట్ కార్డు ఉద్యమం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం, ప్రతినిధి బాలరాజు ఆగస్టు 23.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల.
తెలంగాణ ఉద్యమకారుల పోరం ఆధ్వర్యంలో పోస్ట్ కార్డుల ఉద్యమం ఆగస్టు 20 నుండి ఆగస్టు 31 వరకు పోస్ట్ కార్డు ఉద్యమం నిర్వహిస్తుందని తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు తెలంగాణ దశ మలిదశ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ రాహుల్ గాంధీ ఎంపీకి రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో అయినా ఆరో గ్యారెంటీగా ఉద్యమం కారుల కు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరుతూ ఉద్యమకారులు పోస్ట్ కార్డు ఉద్యమాన్ని తెలంగాణ ఉద్యమకారులు ప్రారంభిస్తున్నట్లు మీడియా ద్వారా రాష్ట్ర తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షులు జోగు అంజన్న తెలియజేసినారు.

# ఇల్లందు కోర్టును సందర్శించిన జిల్లా జడ్జి వసంత్ పాటిల్





**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్)ఆగస్టు 23 :**శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్జి వసంత్ పాటిల్ ఇల్లందు కోర్టును సందర్శించినారు. ఇల్లందు జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికినారు. అనంతరం ఇల్లందు బార్ అసోసియేషన్ సభ్యులు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించినారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణంలో మొక్కలు నాటినారు,గత ఐదు నెలలుగా నిర్మాణంలో ఉన్న మరమ్మత్తులు పనులను వారు పర్యవేక్షించినారు, పెండింగ్లో ఉన్న పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ లను ఆదేశించారు. పలు రికార్డులు పరిశీలన చేసినారు అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇల్లందు కోర్టుకు కక్షిదారుల కొరకు న్యాయవాదుల కొరకు శౌచాలాయాలను ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేసినారు. అనంతరం తేనేటి విందు లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి, ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కే. ఉమేశ్వరరావు ప్రధాన కార్యదర్శి, కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాదులు పెద్దూరు నరసయ్య దంతాల ఆనంద్, ఎస్. వి. నరసయ్య , పి. గోపీనాథ్, కే. నారాయణ, పి. బాలకృష్ణ, ఎస్. వెంకటేశ్వర్లు, బి. రవి కుమార్ నాయక్, ఎస్. సత్యనారాయణ దొర, ఎస్. బన్సీలాల్, ఏవో జె. కిరణ్ కుమార్, జిల్లా కోర్టు సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శాంతి నిలయంను ఆకస్మికంగా సందర్శించిన సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగష్టు 23.** యాదాద్రి భువనగిరి జిల్లా మండల కేంద్రంలో గల శాంతి నిలయం హర్ఫానైజ్ హెూమ్ ను శనివారం నాడు మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ విద్యార్థుల ఎంపిక విధానం, వారికి కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలు, మౌలిక సదుపాయాల పరిశీలించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వారికి మధ్యాహ్నా భోజన సదుపాయం ను వంటలను పరిశీలించారు. అనంతరం నిర్వాహకులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ అడ్వకేట్ దంతూరి సత్తయ్య, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ జాఫర్ అలీ, లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, హెూమ్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ వ్యక్తిగత ఇంటి పరిసరాల పరిశుభ్రతపై దృష్టి పెట్టాలి

- ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన నిర్మించుకోవాలి
- సీజనల్ వ్యాధులపై ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి
- నార్సింగి మండల కేంద్రంలో సుడిగాలి పర్యటనల్లో కలెక్టర్ రాహుల్ రాజ్

**ఆగష్టు 23 (సీ కే న్యూస్) చేగుంట**
నార్సింగ్ మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, క్షేత్రస్థాయిలో ఇందిరమ్మండ్ల పురోగతి, గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత, పల్లె దావకాన విస్తృత తనిఖీలు.
మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
ప్రజలందరూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, ఇందిరమ్మ ఇండ్ల పురోగతి సాధించాలని, ప్రజారోగ్య పరిరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.
నార్సింగి మండల కేంద్రంలో విస్తృతంగా పర్యట పర్యటించిన కలెక్టర్ ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి ఆస్పత్రి లో ఉన్న మందుల గదికి వెళ్లి నిల్వ ఉన్న వివిధ రకాల మందులను ఆయన పరిశీలించారు.
మందుల నిల్వల రిజిస్టర్, సిబ్బంది హాజరు పట్టిక, ఓపి రిజిస్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు
ఆసుపత్రి నిర్వహణపై.వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు మందుల జాబితాను చూశారు. పక్కనే ఉన్న టీకాల గదిలోకి వెళ్ళి ఫ్రిజ్ లో నిల్వ ఉంచిన పలు వ్యాక్సిన్లను పరిశీలించారు. అనంతరం ఆస్పత్రిలోని ల్యాబోరేటరీ, ఇంజెక్షన్/ డ్రెస్సింగ్ రూమ్, ప్రసూతి గది, ఇన్ పేషెంట్ గదులను పరిశీలించారు. ఆస్పత్రిలో నెలకు ఎన్ని ప్రసవాలు జరుగుతాయని, గత నెలలో ఎన్ని జరిగాయని అడిగి తెలుసుకున్నారు.
రోగులతో మాట్లాడుతూ వైద్య చికిత్సలపై ఆరా తీశారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వారి నుంచి అతి భారీ వర్షాలు పడటం జరిగినదని మూడు రోజులుగా వర్షాలు తగ్గుముఖం పట్టినవని సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా వంటి వ్యాధులు, విష జ్వరాలు సోకే అవకాశం ఉన్నందున అలాగే గ్రామ ప్రజలు ఇంటిని, ఇంటి ఆవరణ ను శుభ్రంగా ఉంచుకోవాలని, పంచాయతీ సెక్రటరీలు ఆశా కార్యకర్తలు గ్రామాలలో ప్రతి ఇంటిని సందర్శించి నీరు నిలువకుండ తొలగిస్తున్నారని దోమల లార్వాలను సమూలంగా నిర్మూలించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని
దోమలు, ఈగలు వాలకుండా పరిశుభ్రంగా ఇంటిని ఉంచుకొని ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలనీ ప్రజలకు హితవు పలికారు.
అనంతరం నర్సంపల్లి గ్రామంలో గ్రామ పారిశుద్ధ పనులను, ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పనులను, పల్లె దవకాన ను కలెక్టర్ పరిశీలించారు
తమకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు త్వరిత గతిన నిర్మించుకోవాలని , ప్రభుత్వం దశలవారీగా బిల్లులు జమ చేయడం జరుగుతుందని పేదవారి సొంతింటి కల నెరవేర్చుకోవాలని చెప్పారు. నర్సంపల్లి గ్రామ పరిసరాలను పరిశీలిస్తూ మీరు నిల్వ ఉన్న ప్రదేశాలను వెంటనే తొలగించాలని దోమలు పుట్టకుండా కుట్టకుండా చూడాలని దోమల లార్వాలను నిషేధించి ఫ్రైడే డ్రై డే సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. పల్లె దావకానను పరిశీలించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సమయపాలన పాటించాలని రోగులతో మర్యాదగా మెలగాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు





# పిల్లలకు సామాజిక చైతన్యం కలిగించేలా బ్యాగ్ లెస్ డే నిర్వహణ.....





**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**
**బ్యాగ్ లెస్ డే సందర్భంగా మాక్ పోలింగ్ నిర్వహణ**
**మోమినాన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఆగస్టు–23:**
పిల్లలకు సామాజిక చైతన్యం కలిగించేలా బ్యాగ్ లెస్ డే నిర్వహించడం జరుగుతుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, స్థానిక మోమినాన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ బ్యాగ్ లెస్ డే సందర్భంగా పిల్లలకు సామాజిక చైతన్యం కలిగించేలా వివిధ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. మోమినాన్ ప్రభుత్వ పాఠశాలలో ప్రజాస్వామ్యం, ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించేలా మాక్ పోలింగ్ నిర్వహించడాన్ని అదనపు కలెక్టర్ అభినందించారు.
ప్రతి నెలా 4వ శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాగ్ లెస్ నిర్వహించడం జరుగుతుందని, పిల్లలు పుస్తకాలు లేకుండా పాఠశాలకు వచ్చి వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. అదనపు కలెక్టర్ పర్యటన సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు అరికట్టాలి...

**చిన్నారుల భవిష్యత్తును కాపాడుదాం...**
**హైకోర్టు న్యాయమూర్తి పి.శామ్ కోషి..**



**ఎల్బీనగర్ సీ కే న్యూస్ ప్రతినిధి,**చిన్న వయసులో అమ్మాయిలకు వివాహం చేస్తే ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని, తల్లిదండ్రులు అవగాహన లేకుండానే భయం మీద ఆధారపడి తక్షణ నిర్ణయాలు తీసుకోవడం తగదని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి పి.శామ్ కోషి అన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించేందుకు రంగారెడ్డి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక అవగాహన సమావేశం ఎల్ బి నగర్ లోని చిత్ర లేఔట్ కమ్యూనిటీ హాల్ లో జరిగింది. సహచర హైకోర్టు న్యాయమూర్తులు అభినంద్ కుమార్ శవిలి, చలపతి రావులతో కలిసి హాజరై ఆయన మాట్లాడారు. ఆత్మవిశ్వాసం కోల్పోవడం, ఆర్థిక దారిద్ర్యంలో ఇరుక్కుపోవడం, గృహ హింసకు గురవడం వంటి సమస్యలు వారిని వెంటాడుతుండడంతో బాల్య వివాహాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాల్య వివాహాల నిర్మూలన ఇది చట్టపరమైన సమస్య మాత్రమే కాదని ఇది ఒక సామాజిక, మానవతా సమస్య కూడానని తెలిపారు. ఒక కుటుంబం జీవితాన్ని మాత్రమే కాకుండా ఒక తరం భవిష్యత్తును శాశ్వతంగా ప్రభావితం చేసే ఘోరమైన పనిగా పేర్కొన్నారు. దేశ చట్టం ప్రకారం బాలికలకు 18 సంవత్సరాలు, బాలురకు 21 సంవత్సరాల వయస్సు నిండకముందే వివాహం చేయడం చట్టపరంగా నేరమన్నారు. ఈ చట్టం ఉన్నప్పటికీ అనేక తండాలు గ్రామాలు పట్టణాలలో ఇంకా ఈ పద్ధతులు కొనసాగుతున్నాయన్నారు. ఎ రూపంలో ఉన్నా అవి నిషేధించబడాల్సినవేనని బాల్య వివాహల వల్ల కలిగే అనర్థాలు ఎంతో స్పష్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు. పరిస్థితులను మార్చాలంటే, న్యాయవ్యవస్థ ఒక్కటే కాదని సమాజం మొత్తం కలిసికట్టుగా స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు, యువత, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, పారా లీగల్ వాలంటీర్స్ ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని సూచించారు. న్యాయమూర్తులు అభినంద్ కుమార్ శవిలి, చలపతి రావులు మాట్లాడుతూ బాల్య వివాహాలు వ్యతిరేక చట్టాలు, సామాజిక బాధ్యతల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ మెంబర్ సెక్రటరీ పంచాక్షరి మాట్లాడుతూ.. చైల్డ్ మ్యారేజ్ నిర్మూలన కోసం రాష్ట్రవ్యాప్తంగా లీగల్ సర్వీసెస్ అధికారం కృషి చేస్తోందన్నారు. చట్ట పరిజ్ఞానంతో పాటు, బాధితులకు న్యాయ సహాయం అందించడమే మా లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మెంబర్ సెక్రటరీ పంచాక్షరి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి కర్ణ కుమార్, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ రంగారెడ్డి ఇన్చార్జి సెక్రటరీ శ్రీవాణి, అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, ఎల్బీనగర్ జోన్ డిసిపి ప్రవీణ్ కుమార్, బార్ అసోసియేషన్ సభ్యులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, పారా లీగల్ వాలంటీర్స్, పోలీస్ శాఖ, న్యాయశాఖ సిబ్బంది తదితరులు హాజరయ్యారు. అనంతరం జన్మతః డయాబెటిస్ తో బాధపడుతూ ఒక కాలును కోల్పోయిన లికిత అనే బాలికకు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ వీల్ చైర్ అందజేశారు. బార్ అసోసియేషన్ సభ్యులు ప్రతాప్ రెడ్డి నేతృత్వంలో జనరల్ సెక్రటరీ కార్తీక్ సహకారంతో లికితకు రూ. 25 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు, పారా లీగల్ వాలంటీర్లకు వారి సేవలకు గుర్తింపుగా న్యాయమూర్తులు అభినందన పత్రాలు అందజేశారు.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

### ఈ ఎమ్మెల్యేలను మార్చాల్సిందేనా?

# కొత్తవారు వస్తారా?

కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత ఏడాదిలోనే అనేక వివాదాలు చోటు చేసుకున్నాయి. అయితే ప్రభుత్వ పరంగా కాదు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల కాదు. కేవలం ఎమ్మెల్యేల వల్లనే పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకూ ఎమ్మెల్యేల్లో చాలా మంది పార్టీ లైన్ దాటి వ్యవహరిస్తున్నారు. లెక్కలేని తనం వారిలో కనిపిస్తుంది. నియోజకవర్గానికి తామే బాస్ లుగా వ్యవహరిస్తున్నారు. తాము ఎన్నికయింది ఎవరి వల్లనన్నది గుర్తించని పరిస్థితుల్లోకి కొందరు ఎమ్మెల్యేలు వచ్చేశారు. అందుకే టీడీపీ నాయకత్వానికి ఈ ఎమ్మెల్యేలతో ఇబ్బందికరంగా మారింది. నిజానికి చెప్పాలంటే చంద్రబాబు నాయుడు గత మూడు దఫాలు ముఖ్యమంత్రిగా చేసినప్పుడు తలెత్తని వివాదాలు ఇప్పుడు కనిపిస్తున్నాయి.

**నాడు ఎమ్మెల్యేలు...**

నాడు ఎమ్మెల్యేలు ఒక పద్ధతిని పాటించేవారు. నియోజకవర్గాల్లో ఎలాంటి అవినీతి పనులకు, అక్రమాలకు వేలు పెట్టేవారు కాదు. అవసరమనుకుంటే స్థానిక నియోజకవర్గ ప్రజలకు సాయం చేసి వారి మన్ననలను పొందేవారు. కాకుంటే బయట ప్రాంతాల్లో వ్యాపారాలు చేసుకోవడంతో పాటు ఏదో ఒక పెద్ద పైరవీని చేసుకుని తాము ఎన్నికల్లో ఖర్చు పెట్టుకున్న మొత్తాన్ని తిరిగి రాబట్టుకునే ప్రయత్నం చేసేవారు. అప్పట్లో ఇవేమీ బయటకు వచ్చేవి కావు. కానీ ఇప్పుడు ఇలా కాదు. నియోజకవర్గాల్లోనే ఎమ్మెల్యేలు దుకాణాలు తెరిచారు. ఇసుక, మద్యం ఏ విషయంలోనూ వేలు పెట్టకుండా ఉండలేకపోతున్నారు. నియోజకవర్గం ప్రజల వద్దనే చేతులు కూడా చాచేవారు కూడా లేకపోలేదు. దీనికి తోడు హంగామా, అనుచరుల ముందు ఎమ్మెల్యే అని చెప్పుకోవడానికి చేస్తున్న వీరంగం చేస్తున్నారు.

**కంట్రోల్ చేయడం ....**

వీరిని కంట్రోల్ చేయడం నాయకత్వానికి కూడా సాధ్యం కాదు. అలవాటు పడిన ప్రాణం ఊరికే ఉండదు.అందుకే ఎమ్మెల్యేలు చేసిన తప్పులను ఒక్కొక్కటిగా నాయకత్వం లెక్క పెట్టుకోవాల్సి వస్తుంది. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేల పనితీరుపై నివేదికలు తెప్పించుకుంటున్నారు. పార్టీ నుంచి సస్పెండ్ చేసుకుంటూ పోతే చాలా మందిని చేయాల్సి వస్తుంది. అందుకే వార్నింగ్ లతో సరిపెడుతున్నారు. అయితే ప్రస్తుతం ఉన్నఎమ్మెల్యేల్లో చాలా మందికి వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు దొరకడం కూడా కష్టమేనని అంటున్నారు. మొన్నటి ఎన్నికల్లోనే చంద్రబాబు సీనియర్ నేతలను నిర్దాక్షిణ్యంగా పక్కన పెట్టారు. ఈసారి ఇప్పుడు వివాదాల్లో చిక్కుకుంటున్న వారికి మాత్రం నో టిక్కెట్ అన్నది పార్టీ వర్గాల నుంచి వినిపిస్తున్న టాక్. కార్యకర్తల అభిప్రాయం కూడా ఇలాగే ఉండటంతో నాలుగేళ్లు వీరు ఏం చేసినా వార్నింగ్ లతో సరిపెట్టాల్సిందే. అంతే తప్ప చర్యలుండవు. అసలు చర్యలు ఎన్నికల్లోనే.

# నకిలీ పుచ్చకాయను గుర్తించడం ఎలా...

వేసవి దగ్గరకు వచ్చింది. ఈ సీజన్‌లో ఎక్కువ డిమాండ్ ఉండేది పుచ్చకాయలకు. అయితే వీటికి రంగు రావడానికి కొన్ని రసాయనాలు కలుపుతూ ఉంటారు. వాటిని గుర్తించాలి. ఇలాంటి పుచ్చకాయ తింటే ఆరోగ్యమేమో కాని... అనారోగ్యం మాత్రం తప్పక వస్తుంది. మరి రసాయనాలు కలిపిన పుచ్చకాయను ఎలా గుర్తించాలో తెలుసుకుందాం. . . .

పుచ్చకాయను చూస్తే నోరూరుతుంది. అలాగే పుచ్చకాయ పండు ఆరోగ్యానికి చాలా మంచిది. శరీరంలో ఎర్ర రక్త కణాలను పెంచుతుంది. నీటి శాతాన్ని నిర్వహిస్తుంది. క్యాన్సర్‌తో పోరాడుతుంది, గుండె ఆరోగ్యానికి మంచిది, కళ్లకు మంచిది, వీటిని తినడం వల్ల కలిగే ప్రయోజనాలు అనేకం. వేసవిలో తప్పకుండా తినాల్సిన వాటిలో ఒకటి ఇది. మార్కెట్‌లో లభించే అన్ని పుచ్చకాయలు మంచివే అని చెప్పలేం. అవి త్వరగా పండేందుకు వాటిలో రసాయనాలు కలుపుతూ ఉంటారు. పుచ్చకాయలు త్వరగా చెడిపోకుండా ఉండేందుకు, లోపలి భాగం ఎరుపు రంగులో ఉండాలని వివిధ కారణాలతో పుచ్చకాయలకు రసాయనాలు కలుపుతారు. ఆ పండ్లు చూసినప్పుడు చాలా ఎర్రగా ఉంటాయి. కానీ రుచి మాత్రం ఉండదు. పండును తియ్యగా చేసేందుకు రసాయనాలు కూడా ఉపయోగిస్తారు. ఇలాంటి పండ్లు ఆరోగ్యానికి చాలా హానికరం.

సూదితో పొడిచిన రంధ్రం

సాధారణంగా పండ్లను సరిగా పరిశీలిస్తే అందులో కెమికల్ కలిపారో లేదో అర్థం చేసుకోవచ్చు. నిశితంగా పరిశీలిస్తే మీకే తెలుస్తుంది. పుచ్చకాయలో సూదితో పొడిచిన చిన్న రంధ్రం ఉంటుంది. అమ్మేవారిని అడిగితే ఈ విషయం ఒప్పుకోరు. ఇలాంటి పండ్లు కొని ఆరోగ్యాన్ని పాడు చేసుకోకండి.పండ్లు త్వరగా పక్వానికి రావడానికి కార్బైడ్‌ను కలుపుతారు. ఇది ఇథనాల్ వాయువును ఉత్పత్తి చేస్తుంది. దీని ఫలితంగా పండ్లు త్వరగా పండుతాయి. త్వరగా పక్వానికి రావడానికి, రంగు వచ్చేలా చేయడానికి సుడాన్ రెడ్, మిథనాల్ ఎల్లో, మెర్క్యూరీ క్రోమేట్ వంటి రసాయనాలను కూడా ఉపయోగిస్తారని ఆహార నిపుణులు చెబుతున్నారు.




**రసాయనాలు ఇంజెక్ట్ చేస్తారు**

పుచ్చకాయలను కొందరు ఎర్లీగానే కట్ చేసి తీసుకొస్తారు. దానిలో రసాయనాలను ఇంజెక్ట్ చేస్తారు. అయితే ఇలా చేసినప్పుడు గుజ్జు పగిలిపోయి రంగులో తేడా ఉంటుంది. కోసినప్పుడు విడిపోతే ఆ పుచ్చకాయలో కెమికల్ కంటెంట్ ఉందని చెప్పొచ్చు. కొన్నిసార్లు మనం పుచ్చకాయను కోస్తుంటే గుజ్జులో తేడా కనిపిస్తుంది. కింద పడుతూ ఉంటుంది. అది సరైనది కాదని అర్థం.

**తెల్లటి మచ్చలు కనిపిస్తే..**

పుచ్చకాయ పండ్లపై తెల్లటి మచ్చలు కనిపిస్తే, అలాంటి పండ్లపై రసాయనాలు స్ప్రే చేసినట్లు భావించవచ్చు. వాటిని చేతులతో తాకగానే పౌడర్ చేతులకు అంటుకుంటుంది. అలాంటి పండ్లను కొనకండి. త్వరగా పండేందుకు ఇలాంటి కెమికల్స్ వాడుతారు. ఆరోగ్యానికి మంచిది కాదు.పుచ్చకాయ బాగా పండాలి. కానీ కాయలుగా ఉన్నప్పుడే వాటిని తీసుకొచ్చి కొందరు రసాయనాలు కలుపుతారు. దీంతో పండిన పుచ్చకాయ గింజలు చాలా చిన్నవిగా ఉండాయి. అదే సహజంగా పండిన పుచ్చకాయ పండ్ల గింజలు నల్లగా ఉంటాయి..., పెద్దగా ఉంటాయి.

**శరీరంపై దుష్ప్రభావాలు**

కార్బైడ్‌తో చేసిన పండ్లను తినడం వల్ల కాలేయం, మూత్రపిండాల

ఆరోగ్యం దెబ్బతింటుంది. మిథనాల్ కాలేయం, మూత్రపిండాల ఆరోగ్యాన్ని పాడుచేస్తుంది. క్రోమేట్ కడుపు సమస్యలు, రక్తహీనత, మెదడు దెబ్బతినడం, సంతానోత్పత్తి తగ్గడం వంటి సమస్యలను కలిగిస్తుంది. మనం ఆరోగ్యంగా ఉండాలంటే పండ్లను తింటాం. కానీ మనం తినే పండ్లు శరీరానికి హాని కలిగించే అవకాశం ఉంది. ఎందుకంటే లాభం కోసం పండ్లపై రసాయనాలు వాడుతున్నారు. రసాయన రహిత పండ్లు తినడం మాత్రమే ఆరోగ్యానికి మంచిది. పుచ్చకాయ కొనేటప్పుడు పైన చెప్పిన విషయాలను గుర్తుంచుకోండి



## లైట్ బీరు తాగితే.. గుండె జబ్బులు రావంట..

# కిడ్నీలో రాళ్లు ఉండవంట..!

బీర్.. ఆ పేరు వినగానే ఉత్సాహం ఉరకలేస్తుంది కదూ.. అసలే ఎండాకాలం.. చిల్డ్ బీర్ కొడితే ఎంత బాగుండో అనిపిస్తోంది కదా.. బీర్ చాలా ఏళ్లుగా ఎక్కువమంది.. ముఖ్యంగా యువత ఇష్ట పడే మద్యం. పండుగలు, బెస్ట్ ఫ్రెండ్స్ కలిసినప్పుడు.. లేదా అప్పుడప్పుడు ఒంటరిగా కూడా యూత్ బీర్ కొడుతుంటారు.అయితే మద్యం ఆరోగ్యం హానికరం అని అంటుంటారు. కానీ వినియోగంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటే బీర్ ఆరోగ్యానికి హానికరం కాదట. మనం నమ్మకాలకు విరుద్ధంగా బీర్ కూడా మంచి ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తుందట. బీర్ ను అతిగా వాడకుండా.. ఒక గ్లాసు బీర్ తో జీవితాన్ని సులభంగా, ఆనందంగా గడపడానికి సాయపడుతుందట.

బీర్ తయారీలో ఈస్ట్, హాప్ లు, తృణధాన్యాలతో తయారు చేయడం, వాటిని పులియ బెట్టడం ద్వారా బీర్ తయారు చేస్తారు. ఒక బీర్ క్యాన్ లో ఆల్కహాల్ గాఢతన 4-6 శాతం మాత్రమే ఉంటుంది. ఇందులో 40శాతం వరకు పోషకాలు గల పానీయం ఉంటుంది. దీనిలో ఖనిజాలు, విటమిన్లు ఉంటాయి. బీర్ మితంగా వినియోగించినప్పుడు ఆరోగ్యానికి సహాయపడుతుంది బేవరేజెస్ కంపెనీ ప్రతినిధులు చెప్పారు. బీర్ తాగడం వల్ల కలిగే ఐదు ప్రయోజనాలను తెలుసుకుందాం..

**గుండెకు ఆరోగ్యాన్ని..**

బీర్ అనేది గుండెకు ఆరోగ్య కరమైన ఆల్కహాలిక్ పానియం. బీర్ తీసుకోని వారితో పోలిస్తే బీర్ తాగేవారికి గుండె జబ్బులు వచ్చే ప్రమాదం 42 శాతం తక్కువగా ఉన్నట్లు తెలిసింది. అయితే బీర్ మితంగా తీసుకుంటేనే గుండె ఆరోగ్యంగా ఉంటుందని పరిశోధకులు అంటున్నారు. 5 శాతం ఆల్కహాల్ తీసుకోవడం మంచి వినియోగం అని .. ఆరోగ్యం అని చెపుతున్నారు.

**బ్లడ్ షుగర్ నియంత్రణ**

చాలా మందికి రక్తంలో చక్కెర (బ్లడ్ షుగర్) ఓ సాధారణ సమస్య అయింది. మితమైన బీర్ వినియోగం వల్ల రక్తంలో చక్కెర లెవెల్స్ ను నియంత్రణలో ఉంచొచ్చు. బీర్ వినియోగం డయాబెటిస్ కు ప్రమాదకరం అయినా ఇన్సులిన్ నియంత్రణకు పనిచేస్తుందని అధ్యయనాలు చెపుతున్నాయి. అయితే చక్కెర తో కూడిన ఆల్కహాలిక్ బీర్ పానియాలను అవాయిడ్ చేయాల్సి ఉంటుంది.

**కిడ్నీ స్టోన్స్**

మూత్రనాళ వ్యవస్థలోఅదనపు కాల్షియం నిల్వల నిరోధించడంలో మితమైన బీర్ వినియోగం సహాయ పడుతుంది. ఇది అధిక మూత్ర ఉత్పత్తి, మూత్ర నాళాలను విస్తరింపజేసి మూత్ర పిండాల రాళ్లను నొప్పి లేకుండా ఫ్లష్ చేస్తుంది. అయితే ఇక్కడో పెద్ద సమస్య ఉంది. అధికంగా బీర్ తాగితే మూత్రపిండాల్లో రాళ్లు వస్తాయి. కాబట్టి బీర్ వినియోగం మితంగా ఉండాలి.

**క్రియేటివిటీని పెంచుతుంది**

బీర్ తాగితే క్రియేటివిటీ పెరుగుతుందట. కాన్షియస్ నెస్ అండ్ కాగ్నిషన్ అనే జర్నల్ చేసిన ఓ అధ్యయనంలో బీర్ సేవించే పురుషులు , సాధారణ పురుషులకంటే వేగంగా శబ్ద పజిల్ లను పరిష్కరించగలరని తేలింది. ఇది సమస్యల పరిష్కార నైపుణ్యాలను మెరుగు పర్చే నమ్మకం స్థాయిని గణనీయంగా పెంచుతుందట.

సో.. బీర్ తాగితే మంచిదే.. కానీ అధికంగా తాగితే ఆరోగ్యానికి ప్రమాదమే.. జాగ్రత్త వహించాలి.

# 'బాహుబలి: ది ఎపిక్' ఫ్యాన్స్‌లో సందేహాలు






బాహుబలి -1, బాహుబలి -2 రెండు సినిమాలను కలిపి ఒకే సినిమాగా వీక్షించే అవకాశం ఉంటే మీరు థియేటర్‌కి వెళతారా? కట్టప్ప వెన్నుపోటు లాంటి ప్రశ్న ఇది! నిజానికి బాహుబలి కథను ఒకే సినిమాగా తెరపై చూడాలని చాలా మంది ఉత్సాహపడ్డారు. కానీ ఆ కల వారికి ఇప్పటికీ నెరవేరలేదు. ఎట్టకేలకు బాహుబలి -1, బాహుబలి -2 రెండు సినిమాలను మెర్జ్ చేసి ఒకే సినిమాగా వీక్షించేలా 4కే వెర్షన్ ని రెడీ చేసి రిలీజ్ కి సిద్ధం చేసారు. అక్టోబర్ 31న ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం %-%బాహుబలి- ది ఎపిక్%-% పేరుతో విడుదల కానుంది. ఈనెల 14న థియేటర్లలో విడుదలవుతున్న కూలీ లేదా వార్ 2 సినిమాను వీక్షించే ప్రేక్షకులు %-%బాహుబలి: ది ఎపిక్%-% టీజర్- ఫస్ట్ లుక్‌ను వీక్షించే అవకాశం ఉంది. బాహుబలి విడుదలై పదేళ్లు అయిన సందర్భంగా ఇప్పుడు ఒకే వెర్షన్ ని రిలీజ్ చేయడం ద్వారా మరోసారి ప్రజల్లోకి వెళుతున్నామని రాజమౌళి గతంలో తెలిపారు. తాజాగా 31 అక్టోబర్ రిలీజ్ తేదీతో రూపొందించిన స్పెషల్ పోస్టర్ లో ప్రభాస్ వర్సెస్ రానా లుక్ హైలైట్ గా కనిపిస్తోంది. సూర్యవంశపు రాజు బాహుబలి, అతడి సోదరుడైన భళ్లాల దేవుడిని ఈ పోస్టర్ లో చూపించారు. వార్ సమయంలో ఆ ఇద్దరి రౌద్ర రసాన్ని ఆవిష్కరిస్తూ అద్భుతమైన యాక్షన్ ఎపిసోడ్స్ ని రాజమౌళి తెరకెక్కించారు. ఇప్పుడు బాహుబలి- ది ఎపిక్ లో రెండు భాగాల సినిమాను ఒకే చిత్రంగా చూపించాలి గనుక చాలా సన్నివేశాలను తొలగించి ఉంటారని అంతా ఊహిస్తున్నారు.



**ఆకుపచ్చ రంగులో ఉన్న రీగల్ రేడియన్స్ నిధి అగర్వాల్ యొక్క ఎత్నిక్ గాంభీర్యం**

# రీఎంట్రీకి రెడీ అయిన మరో హీరోయిన్



ఫిల్మ్ ఇండస్ట్రీలో ఎవరెప్పుడు ఎలా మెరిసి, ఎలా సడెన్ గా కనుమరుగైపోతారో చెప్పలేం. మరీ ముఖ్యంగా హీరోయిన్లు. కొందరు హీరోయిన్లకు సక్సెస్ వచ్చినప్పటికీ ఇండస్ట్రీలో కనిపించరు. దానికి ఎన్నో రకాల కారణాలుండొచ్చు. అలాంటి ఓ హీరోయినే నటి రేఖ. శ్రీను వైట్ల దర్శకత్వంలో వచ్చి మొదటి సినిమా ఆనందంతో ఎంతో మందిని మెప్పించిన రేఖ తెలుగు ప్రేక్షకులకు బాగా పరిచయస్తురాలే.

**ఏ సపోర్ట్ లేకుండానే..**

ఆనందం సినిమా సక్సెస్ తర్వాత తెలుగులో దొంగోడు, ఒకటో నెం. కుర్రాడు, జానకి వెడ్స్ శ్రీరామ్ లాంటి హిట్ సినిమాల్లో కనిపించిన రేఖ కొంతకాలానికి తెలుగు సినిమాకు దూరమై లైమ్ లైట్ లో కనిపించకుండా పోయింది. కర్ణాటకకు చెందిన రేఖ చిన్న ఏజ్ లోనే సినీ రంగంలోకి ఎంట్రీ ఇచ్చింది. ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండానే ఇండస్ట్రీలోకి వచ్చిన రేఖకు అదే టైమ్‌లో కన్నడ ఇండస్ట్రీ నుంచి కూడా ఆఫర్లు రావడం మొదలుపెట్టాయి.

**పర్సనల్ రీజన్స్ వల్ల ఇండస్ట్రీకి దూరం**

కానీ 2014 తర్వాత రేఖ పర్సనల్ రీజన్స్ మరియు హెల్త్ ఇష్యూస్ కారణంగా రెస్ట్ తీసుకోవాలని నిర్ణయించుకుని, సినీ ఇండస్ట్రీకి దూరమైంది. అలాంటి రేఖ ఇప్పుడు తిరిగి యాక్టింగ్ ను కంటిన్యూ చేయాలని డిసైడైంది. అందులో భాగంగానే టాలీవుడ్ లోకి కంబ్యాక్ ఇవ్వడానికి ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. నటిగా తనను ఛాలెంజ్ చేసే పాత్రల కోసం రేఖ ఇప్పుడు వెతుకుతున్నట్టు సమాచారం. సినిమాల్లోనే కాకుండా ఓటీటీ షో లలో ఏదైనా పవర్‌ఫుల్ రోల్స్ ఉన్నా చేయడానికి రెడీ అంటోంది రేఖ. అందులో భాగంగానే రేఖ రీసెంట్ గా తన పేరుతో ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ ను కూడా ఓపెన్ చేసి, దాని ద్వారా ఫ్యాన్స్ కు రెగ్యులర్ గా టచ్ లో ఉంటుంది. అయితే ఇన్నేళ్ల తర్వాత కూడా రేఖ అంతే అందంతో కనిపిస్తూ అదే ఆకర్షణతో ఆడియన్స్ ను ఎట్రాక్ట్ చేస్తోంది. మరి తను కోరుకున్న కంబ్యాక్ రేఖకు ఎప్పుడు దొరుకుతుందో చూడాలి.